بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 51

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

17 డిసంబర్ 2020, 01 జమాది ఉల్ అవ్వల్ 1442, 17 ఫతహ్ 1399.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلِلّٰہِ مَا فِی السَّمٰوٰتِ وَمَا فِی الۡاَرۡضِ ؕ وَکَفٰی بِاللّٰہِ وَکِیۡلًا ۝ اِنۡ یَّشَاۡ یُذۡہِبۡکُمۡ اَیُّہَا النَّاسُ وَیَاۡتِ بِاٰخَرِیۡنَ ؕ وَکَانَ اللّٰہُ عَلٰی ذٰلِکَ قَدِیۡرًا ۝ (النساء:133،134)

అనువాదం: భూవ్యాకాశములయందున్న దంతయు అల్లాహ్‌దే. దీని సంరక్షణమునకు అల్లాహ్ సమర్థుడు. ఓ ప్రజలారా! అతడు కోరినచో మిమ్ములను అంతమొందించి ఇతరులను తెవచ్చును. ఆ పని చేయుటలో పరిపూర్ణ శక్తి గలవాడు. (నిసా: 126).

అంతర్గత పరిశుభ్రతను కోరుకొను వారు బహిర్గత పరిశుభ్రతను పాటించవలెను. ఎందుకనగా ఒక శక్తి ప్రభావం మరొక శక్తిపై, ఒక అంచు మరొక అంచుపై ప్రభావం చూపుతుంది.
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

హెచ్చరికలతో కూడిన భవిష్యవాణులు ప్రాయశ్చిత్తం, పశ్చాత్తాపంలతో మారిపోతుంటాయి. అలా నరకంను గూర్చి చేసిన భవిష్యవాణి కూడ మారిపోతుంటుంది. ప్రజలు అల్లాహ్ వైపు ఆసక్తిని కనబర్చుతూ, అతని ప్రీతిని పొందుటకు ప్రయత్నించినచో అతడు ఆయా ప్రజలు నివస్తున్న దేశాన్ని, భూభాగాన్ని సురక్షితంగా కాపాడును. అతడు కోరుకున్నట్లుగా చేయు సమర్థుడు. కాని మరల ఇలా తెల్పుచున్నాడు: ఖుల్ మా యఅబ ఉబికుం రబ్బి లౌలా దుఆఉ కుం. (ఫుర్ఖాన్: 78) వారితో ఇట్లనుము: ఒకవేళ మీరు నా దానత్వంను స్వీకరించనచితో నాకు ఎలాంటి నష్టం లేదు. ప్రజలు సాధారణముగా ఇలా మాట్లాడు కుంటూ ఉంటారు. వీధి వీధికి ఒక నాటు వైద్యుడు, ఒక డాక్టర్ ఉన్నాడు. ఆసుపత్రి ఉన్నది. వెంటనే చికిత్స చేయించుకొని స్వస్థత పొందవచ్చును కదా?. కాని వారు గ్రహించని విషయమేమనగా, స్వయముగా ముంబై, లాహోర్‌లో ఎంతో మంది డాక్టర్లు ఈ మహామ్మారికి బలై ఈ ప్రపంచాన్ని వీడిపోయారు. ఏ ఏ డాక్టర్లు ఆ మహామ్మారిని రూపుమాపుటకు నియమించబడ్డారో వారందరు ఆ మహామ్మారికే బలై పోయారు. దేవుడు తన దైవత్వ శక్తి ఈ విధముగా కూడ ప్రదర్శిస్తుంటాడు. కావున కేవలం డాక్టర్లపై , వైద్యంపై భరోస కల్గిఉండడం, వివేకం అనబడదు. పరలోకంపై కూడ విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలని అల్లాహ్ తాలా ఆశిస్తున్నాడు. కావున ప్రజలు ఇప్పుడు సాధ్యమైనచో తమ పూర్తి శక్తి సామార్థ్యములను ప్రదర్శించి చూపండి. మానవులు ఒక గజం భూమి కొరకు కొట్టుక చస్తుంటారు. వ్యూహాలు రచిస్తారు. వ్యాజ్యాలపై వ్యాజ్యాలు కోర్టులలో వేస్తుంటారు. దేవుని ఆదేశాన్ని పాటించనప్పుడు కూడ వారిలో ఇలాంటి ఆవేదన, ఆత్రుతా వారిలో కల్గుతాయా?, ఎన్నడు కలుగవు. మూర్ఖ మానవుడు తీవ్ర అనారోగ్యానికి గురైనప్పుడే దేవున్ని గుర్తుచేసు కుంటాడు. కాని వారిని పరిక్షించుటకు ఒక అవకాశాన్ని కల్పించినప్పుడు మరల వారికి మరణమే రానట్లుగా నడుస్తూ, వ్యవహరిస్తూ ఉంటారు. (11వ పేజిలో చదువుము)

**ముసల్మానులు వేలాది సంవత్సరాల పాటు క్రైస్తవ రాజ్యాలను పాలించినప్పటికి వారి నాయకులను ఎంతో గౌరవించారు. కాని ఈ క్రైస్తవులు కేవలం రెండు మూడు వందల సంవత్సరాలు పరిపాలన కొనసాగించగానే వారిలో ఎక్కడలేని గర్వం అహంకారంలు పుట్టుకొచ్చాయి.**

(గత సంచిక తరువాత చదువుము)

అలా కానిచో భర్త స్వర్గానికి భార్య నరకానికి వెళ్ళే అవకాశం లేదా భార్య స్వర్గానికి భర్త నరకానికి వెళ్ళే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ అర్థాల దృష్ట్యా చూసినచో ఇవి ఆధ్యాత్మిక పవిత్రతకు చెందిన బోధనలు అని అర్థమవుతుంది. కావున ఈ అంశంపై ఆరోపణలు చేయుటకు బదులుగా ఈ బోధనలను కొనియాడవలసి వస్తుంది.

మరల చూసినచో ఈ సూక్తి అర్థం ఈ విధముగా కూడ ఉంటుంది. ప్రతి ఒక్కరికి ఒక పవిత్ర జోడి ఇవ్వబడుతుంది. ఇలా చూసినను ఎలాంటి ఆరోపణలకు అవకాశం కనిపించదు. ఒకవేళ ప్రతి పురుషునికి ఒక పుణ్య స్త్రీని, ప్రతి స్త్రీకి ఒక పుణ్య పురుషుడిని ఇవ్వబడును అని భావించిన కూడ ఇందులో ఆరోపణలు చేయవలసిన అవసరమే లేదు. అంతేగాని ఏదేని అపవిత్రపని చేయాలనిసూచించినప్పుడే ఆరోపణలకు అవకాశం ఉంటుంది. పవిత్ర ఖుర్ఆన్ పవిత్రతను గూర్చిన పదాన్ని వాడినప్పుడు దానిఅర్థం స్వర్గ రీత్యా పవిత్రమైనదే స్వర్గంలో వ్యవహరించబడుతుంది.

నర్ విలియం వెూర్ ఈ నూక్తిని అనువాదాన్ని గూర్చి ఒక అపవిత్ర ఆరోపణ చేశాడు. ఆ ఆరోపణను రెవరెండ్ హేరి అలవాటు ప్రకారం బలపర్చాడు. (11వ పేజిలో చదువుము)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

అనువాదం: అల్లాహ్ తాలా మంచిని చెడును రెండింటిని వ్రాసి పెట్టును. ప్రతి ఒక్కరికి స్పష్టముగా తెలియజేయడం కూడ జరిగింది. కావున ఒకవేళ ఎవరైన ఏదేని సత్కార్యము చేయాలని సంకల్పించి మరేదేని కారణంతో చేయలేకున్నను అతనికి ఆ సత్కార్యవు ప్రతిఫలమును పూర్తిగా అందించును. ఒకవేళ అతడు సంకల్పించుకున్న తరువాత ఆ సత్కార్యమును పూర్తి చేసినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా అతనికి 10 నుండి 700 రెట్లు లేదా అంతకన్న ఎక్కువ రెట్లు పుణ్యమును అతని ఖాతాలో జమ చేయును. ఒకవేళ ఎవరైన ఏదేని చెడు చేయాలని తలచి ఆ చెడును తలపెట్ట కుండా ఉన్నచో అతనికి అల్లాహ్ తాలా ఒక సత్కార్యవు పుణ్యఫలమును అందించును, ఆం ఒకవేళ ఎవరైన ఉద్దేశపూర్వకముగా చెడు చేసినచో అతని ఖాతాలో ఒక చెడును వ్రాసి పెట్టును.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్).

అనువాదం: దేవున్ని స్మరించువారి ఉదాహరణ, దేవున్ని స్మరించని వారి ఉదాహరణ సజీవులు, నిర్జీవులను పోలినట్లు ఉండును. అనగా స్మరించువారు సజీవులతో సమానం, స్మరించని వారు నిర్జీవులతో సమానం. ముస్లిం కథనములో ఈ విధముగా కూడ గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. దేవుడు ఆరాధింపబడు గృహములు వెలసిల్లినట్లు, దేవుడు ఆరాధింపబడని గృహములు వెలబోయినట్లు పోలి ఉండును.

(బుఖారి కితాబుద్దావత్)

అనువాదం: దేవున్ని వద్ద ఉన్నటు వంటి విలువైన జ్ఞానమును ఆశించువారు ముందుగా తమ హృదయాలలో దేవునికి ఎలాంటి స్థానము ఉన్నదో పరిశీలించుకోవాలి. ఎందుకనగా తన దాసుని హృదయములో తనకు ఉన్న విలువకు అనుకూలముగానే దేవుడు తన దాసునికి కూడ విలువను ప్రసాదించును.

(ఖషీరియా, బాబుజ్జికర్ పుట 111).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

## మానవ సేవా మరియు మానవ జాతి పట్ల చూపు సానుభూతిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అమూల్యమైన ఉపదేశములు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కరుణామయమైన సెలయేరు ఎల్లప్పుడు నిస్సహాయులకు, నిరుపేదలకు, వ్యాధిగ్రస్తులకు, అనారోగ్యుల కొరకు ప్రవహిస్తూనే ఉండేది. వారు (అ) మానవజాతి పట్ల చూపించిన ప్రేమాభిమానాలకు, సానుభూతికి ఉదాహారణ మనకు మరెక్కడ లభించదు. స్వయముగా తన కన్నులతో చూసిన ఇలాంటి సంఘటణను గూర్చి మౌలాన అబ్దుల్ కరీం సాహెబ్ సయాల్కొటి గారు ఇలా వివరించిరి:

"ఒకసారి కొంత మంది గ్రామీణ మహిళలు తమ పిల్లల వైద్యం కోసం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చిరి. అదే సమయంలో కొందరు సేవకురాల్లు పానకం తీసుక వెళ్ళుటకు తమ చేతులలో పాత్రలను తీసుకొని హుజూర్ గారి గృహము నుండి బయటకు వచ్చుచుండిరి. కాని ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక ప్రయోజనం కొరకు అత్యవసరముగా ఒక వ్యాసంను వ్రాయవలసి ఉండెను. నేను కూడ ఆ సమయంలో అనుకోకుండా అక్కడికి చేరుకుంటిని. ఆ సమయంలో హుజూర్ గారు ఒక యురోపియన్ ఉద్యోగి తన ప్రాపంచిక విధి నిర్వాహణ కోసం సంసింద్ధముగా, చురుకుగా, ఉత్సాహంగా ఉన్నట్లు నిలబడి ఉండిరి. ఐదు, ఆరు పెట్టెలు తెరచి ఉన్నవి, ఆ పెట్టెలలో కొన్ని చిన్న చిన్న సీసాలు, డబ్బాలు గలవు. వాటిలో నుండి కొందరికి కొన్ని మందులు, మరి కొందరికి మరి కొన్ని రకాల మందులు పంపిణి చేయసాగిరి. ఈ విధముగా వారు (అ) ఏకదాటిగా సుమారు మూడు గంటలు పాటు మందులు పంపిణి చేసారు. ఇలా వారి వైద్యశాల కొనసాగింది. కొంత విరామం లభించిన తరువాత నేను హుజూర్‌తో హుజూర్ ఇది చాలా కష్టమైన పని, దీని వలన సమయం అధికముగా వృధా అవుతుంది కదా!. అని విన్నవించుకోగా వారు (అ) ఎంతటి చక్కని సమాధానం ఇచ్చిరో ఒక్కసారి ఆలకించండి. ఇది కూడ ఒక ధార్మిక కార్యమే కదా!. వీరు నిరుపేదలు, చుట్టు ప్రక్కల ఎక్కడ వైద్యశాల లేదు. నేను వారి కోసం అన్ని రకాల అల్లోపతి, యూనాని మందులను కొనుగోలు చేసి సిద్ధముగా ఉంచాను, వారి జబ్బులకు అనుగుణముగా వారికి మందులు పంపిణి చేస్తుంటాను. ఇది ఎంతో పుణ్యకార్యము. ఒక విశ్వాసి ఇలాంటి పుణ్య కార్యములో నిర్లక్ష్యము, అలసత్వం వహించకూడదు."

(సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, రచయిత అబ్దుల్ కరీం సయాల్కొటి (ర) పుట 36).

ఈ సంఘటణను పోలిన మరొక సంఘటనను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.

"ఖాదియాన్ లో నహాల్ సింగ్ పేరు గల ఒక బాంగ్రూ గ్రామస్తుడు ఉండేవాడు..... ఇతడు జమాఅత్‌కు అతి పెద్ద శత్రువు. ఇతని తప్పుడు నేరారోపణ వలన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర)తో పాటు మరి కొందరు అహ్మదీయులపై అపరాధ వ్యాజ్యము మోపబడింది. అతడు పదే పదే ఇతరులతో కలసి అహ్మదీయులను ఇబ్బందులకు గురి చేసేవాడు. దూషించడం అతనికి ఒక దినచర్యగా మారింది. అపరాధ వ్యాజ్యము కొనసాగుచున్న రోజులలోనే అనుకోకుండా అతని అన్న కుమారుడు సంతాసింగ్ భార్య ఆరోగ్యం విషమించసాగింది. అందుకోసం కస్తూరి కావలసి వచ్చింది. ఈ కస్తూరి మరెక్కడా దొరకడం లేదు, పైగా చాలా ధర గలది. అలాంటి పరిస్థితిలో అతడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి పిలువగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతని పిలువు విని వెంటనే బయటకు వచ్చిరి. అతడు హుజూర్‌తో నాకు వెంటనే కస్తూరి కావాలని అడుగగా, హుజూర్ అడిగిన వెంటనే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా లోనికి వెళ్ళి తీసుకవచ్చెదనని చెప్పి వారు (అ) వెంటనే లోనికి వెళ్ళి, సుమారు 5 గ్రాముల వరకు కస్తూరి తీసుకవచ్చి అతనికి ఇచ్చిరి. "

(సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, రచయిత యాకూబ్ అలి ఇర్ఫాని (ర) సంపుటి 2, పుట 306).

మానవజాతి పట్ల సేవ మరియు సానుభూతి దృక్పథంను చూపించు విషయంను తెల్పుచు మరల వారు ఇట్లనిరి: "తమ సౌకర్యములపై తమ సోదరుని సౌకర్యములకు సాధ్యమైనంత వరకు ప్రాధాన్యత ఇవ్వనిచో అట్టి మానవుని విశ్వాసం పరిపూర్ణము కాదని నేను మీకు సత్యాన్ని బోధిస్తున్నాను. ఒకవేళ నా సోదరుడు ఒకరు వృద్ధాప్యం వలన, అనారోగ్యం వలన నేలపై పడుకోవడంను చూస్తూ, నేను ఆరోగ్యముగా, ఉల్లాసంగా ఉండికూడ అతడు ఎక్కడ మంచంను ఆక్రమించునో అనేభయంతో ముందుగానే నేను మంచంపై పడుకున్నచో నా పరిస్థితి చాలా శోచనీయమైనది. నా సోదరుడు అనారోగ్యముగా ఉన్నాడు, బాధ పడుచున్నాడు. అని నేను నా సోదరునిపై ప్రేమాభిమానాలను చూపుతూ అతనికి మంచం ఇవ్వకుండా, అతని కోసం నేను నేలపై పడుకొనుటకు సిద్ధముగా లేకున్నచో వాస్తవానికి నా పిరిస్థితి " అయ్యో ఇదేం దుస్థితి" అనేలా ఉంటుంది. అతనికి విశ్రాంతి కల్గించుటకు సాధ్యమైనంత వరకు తగిన ఏర్పాట్లు చేయకుండా, అతనిని పట్టించుకోకుండా నేను సుఖముగా నిద్రిస్తున్నచో..........ఒక వ్యక్తి తన హృదయంను సున్నితముగా మలుచుకోనంత వరకు అతడు ఒక స్వచ్ఛమైన విశ్వాసి కాలేడు......... మానవ సేవ చేయడం అనేది నాయకుడి లక్షణం. నిరుపేదలతో మృదువుగా, వినయంగా సంభాషించడం దైవ ఆస్థానంలో స్వీకరించబడుటకు ఒక మార్గం. చెడుకు మంచితో సమాధానమివ్వడం శుభపరిణామం, కోపాన్ని అణిచి వేసుకోవడం, క్రోధాన్ని మింగడం వీరుడి లక్షణం. "

( షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395)

మరల వారిట్లు తెల్పిరి: " నా దృష్టిలో సానుభూతి పరిధి చాలా విస్తృతమైనది. అందుకే ఏ జాతి వ్యక్తిని కూడ ఆ పరిధి నుండి వేరు చేయకుము. నీ సానుభూతిని కేవలం ముసల్మానుల వరకే పరిమితం చేయమని నేటి మూర్ఖపు మౌల్వీల వలే నేను మీకు ఉపదేశించడం లేదు. మీరు అలా చేయకూడదు. మీరు దేవుని సకల ప్రాణుల పట్ల సానుభూతిని చూపుమని నేను మీకు నిశ్చయముగా తెల్పుచున్నాను. వారు హైందవులే గాని, ముస్లింలే గాని, మరేవరైన గాని వారు ఎవరని నీవు ఆలోచించకుము. తమ సానుభూతిని కేవలం తమ జాతి వారికే పరిమితం చేయువారి ఏ మాటలను నేను వినటకు సిద్ధముగా లేను".

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 217).

భగవంతుని హక్కులను, భక్తుల హక్కులను నెరవేర్చుటకు మానవుడు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను. భక్తుల హక్కులను నెరవేర్చని వారు భగవంతుని హక్కులను ఎలా నెరవేర్చగలడు. ఈ విషయమును గూర్చి మన ప్రియతమ నాయకుని శిష్యులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వివరించిరి.

"భగవంతుని హక్కులను, భక్తుల హక్కులను నెరవేర్చుటలకు ప్రతి ముస్లిం వ్యక్తి ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెనని గుర్తుంచుకోవాలి. ఏ విధముగానైతే అతడు తన నోటి మాటల ద్వారా దేవుడు తన లక్షణాల రీత్య, స్వభావ రీత్య ఒక్కడేనని అంగీకరించెనో, అదే విధముగా అతడు తన ఆచరణల ద్వారా కూడ అందుకు సాక్ష్యమును ఇవ్వవలెను. అంతేగాకా అతని ప్రాణకోటి పట్ల సానుభూతితో, సున్నితముగా వ్యవహరించవలెను. తన సోదరుల విషయంలో ఎలాంటి అసుయా, ఈర్ష్యా, కపటములను మనస్సులో ఉంచుకోరాదు. ఇతరుల లోపాలను గూర్చి చర్చించుకోకుండా పూర్తిగా జాగ్రత పాటించవలెను. కాని ప్రజలు ఈ స్థాయి నుండి ఇంకా దూరముగా ఉండడాన్ని నేను గమనిస్తూనే ఉన్నాను. మీరు దేవునిలో లీనమైయ్యే వరకు తమను తాము దైవానికి అంకితం చేసుకొనుము. నోటి ద్వారా అంగీకరించినట్లే ఆచరణ ద్వారా నిరూపించి చూపగలరు. ప్రస్తుతం మీరు ప్రాణకోటి హక్కులనే సరిగా నెరవేర్చడం లేదు. మీలో అనేకులు పరస్పరం శత్రుత్వంను, విద్వేషాలను కల్గి ఉన్నారు. తమ కన్న బలహీనులను, పేదవారిని చులకన భావంతో చూస్తున్నారు. వారి పట్ల చెడుగా వ్యవహరిస్తున్నారు. ఒకరు మరొకరిపై పరోక్షంగా నిందలు వేస్తూ, తమ హృదయాలలో ద్వేషమును, వైరమును పెంచుకొనుచున్నారు. కాని అల్లాహ్ తాలా మాత్రం మీరు ఒకే వ్యక్తిత్వం గల వారిగా ఉండవలెనని ఆదేశిస్తున్నాడు. మీరు ఒకే వ్యక్తిత్వం గల వారిగా మారినప్పుడు మీరు మీ హృదయాలను పవిత్రం చేసుకున్నారని భావించవచ్చును. ఎందుకనగా మీ వ్యవహారములు పరస్పరం పారదర్శకంగా ఉండనంత వరకు దేవుని విషయంలో కూడ మీలో పారదర్శకత చేకూరదు. వాస్తవానికి ఈ ఇరు హక్కులలో అల్లాహ్ హక్కుకే అధిక ప్రాధాన్యత ఉ

# జుమా ప్రసంగము

ఈ రోజు బద్రీ అనుచరుల ప్రస్తావన కొనసాగుతుంది.అన్నిటికన్న ముందు నేను ఒక విషయాన్ని సవరణ చేసి చెప్పదలిచాను. అదే మనగా, రెండు జుమాల ముందు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ప్రస్తావన కొనసాగుచున్న సందర్భములో మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన ఒక కథనమును తెలుపడం జరిగింది. ఆ కథనములో తాఊన్‌ను గూర్చి సూచనలు గలవు.

హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెల్పినారు: మీరు సిరియా దేశం వైపు ప్రస్థానం చేయుదురు. ఆ దేశం మీ కొరకు జయించబడును. అక్కడ మీలో నుండి ఒక జబ్బు బహిర్గతమవును. ఆ జబ్బు గడ్డలతో కూడినది లేదా కోసినట్లు తలపించు మరో విధముగా ఉండవచ్చును. ఆ జబ్బు మానవుని బొడ్డు క్రింది భాగంలో నుండి బహిర్గతమవును.

సహి బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: ఆ కథనమును నేను చదివాను. రెండవ కథనములో హజ్రత్ ఉక్బా బిన్ ఆమిర్ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరోజు ఉహద్ ప్రాంతానికి చేరుకొని ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ చదువించారు. బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనిమిది సంవత్సరాల తరువాత ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ చదువించారు.

అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గంతో ఏ ముస్లింను హతమార్చ కూడదు, శత్రువు ఎదురుపడినప్పుడు భయపడి పారిపోకూడదు. అనగా స్థిరముగా ఉంటూ యుద్ధం చేయాలి. అప్పుడు హజ్రత్ అబూ దజాన " అలా అయినచో నేను ఆ ఖడ్గపు హక్కును నెరవేర్చదను " అని సమాధానం ఇవ్వగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఆ ఖడ్గమును అనుగ్రహించెను. ఫలితముగా వారు యుద్ధంలో శత్రువుల తలలను గాలిలోకి ఎగరవేశారు.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. వీరిలో ఒకరు అమరులు కూడ వున్నారు. వారిని కొద్ది రోజుల క్రితం హతమార్చారు. గౌ॥ మహ్‌బూబ్ ఖాన్ గారు తండ్రి సయ్యద్ జలాల్ గారు జిల్లా పిశావర్. మహ్‌బూబ్ ఖాన్ గారిని వ్యతిరేకులు 8 నవంబర్ 2020 తేదీన ఉదయం 8 గం॥లకు షేఖ్ ముహమ్మద్ ఖాన్ పిశావర్‌లో ఫైరింగ్ అమరులుగా మార్చారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ జనాజా ఫఖర్ అహ్మద్ ఫరుఖ్ మురబ్బి సిల్సిలహ్ గారిది. పాకిస్తాన్‌లో వుండిరి. 1 నవంబర్ 2020వ తేదీన సుమారు సాయంత్రము ఆరుంబావు గం॥లకు తమ కుమారులు ఇహ్‌తిషామ్ అబ్దుల్లాహ్‌తో కలిసి అహ్మద్ నగర్ నుండి వస్తుండగా ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

మరో జనాజ గౌ॥ డా॥ అబ్దుల్ కరీమ్ తండ్రి అబ్దుల్లతీఫ్ రబ్వా గారిది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్తాన్‌లో ఎకనామిక్ అడ్వయిజర్‌గా పదవి విరమణ పొందిరి. వీరు 14 సెప్టెంబర్ తేదీన 92 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 13 నవంబర్ 2020, (13 నబువ్వతఁ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఈ రోజు బద్రీ అనుచరుల ప్రస్తావన కొనసాగుతుంది. అన్నిటికన్న ముందు నేను ఒక విషయాన్ని సవరణ చేసి చెప్పదలిచాను. అదే మనగా, రెండు జుమాల ముందు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ ప్రస్తావన కొనసాగుచున్న సందర్భములో మస్నద్ అహ్మద్ బిన్ హంబల్‌కు చెందిన ఒక కథనమును తెలుపడం జరిగింది. ఆ కథనములో తాఊన్‌ను గూర్చి సూచనలు గలవు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అతి త్వరలో మీరు సిరియా వైపు ప్రస్థానం చేయుదురు. ఆ దేశం మీ చేతుల మీదుగా జయించబడును. కాని అక్కడ గడ్డలు, కురుపులతో కూడిన ఒక జబ్బు మిమ్ములను అంటుకొనును. ఆ జబ్బు మానవుడిని మెట్ల అడుగు భాగం నుండి పట్టుకొనును. ఈ కథనము సరిగా అనువాదం చేయబడలేదు. కావున భావం సరిగా వెలువడలేదు. పైగా విషయము స్పష్టము కాలేదు. అందుకే ఈ కథనము యొక్క సరైన అనువాదంను మరల మీ ముందు ప్రస్తావించెదను.

ఇస్మాయిల్ బిన్ ఉబైదుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెల్పినారు: మీరు సిరియా దేశం వైపు ప్రస్థానం చేయుదురు. ఆ దేశం మీ కొరకు జయించబడును. అక్కడ మీలో నుండి ఒక జబ్బు బహిర్గతమవును. ఆ జబ్బు గడ్డలతో కూడినది లేదా కోసినట్లు తలపించు మరో విధముగా ఉండవచ్చును. ఆ జబ్బు మానవుని బొడ్డు క్రింది భాగంలో నుండి బహిర్గతమవును. ఇక్కడ మెట్ల క్రింది భాగం నుండి పట్టుకొనును అని అనువాదం చేశారు. ఈ అనువాదం సరైనది కాదు. ఎందుకనగా మెట్ల కోసం వేరు పదాలను పలుకుతారు. అసలైన అనువాదం బొడ్డు క్రింది భాగం నుండి బహిర్గతమవును. బొడ్డు క్రింది భాగంలో మరియు కాలి పై భాగంలో మరియు శరీరం మధ్యలో గడ్డలు వచ్చినట్లుగా ఆ జబ్బు వచ్చును. హుజూర్ (స) మరల ఇలా తెలిపారు: ఆ జబ్బు వలన అల్లాహ్ తాలా ప్రజలకు అమరత్వంను ప్రసాదించును. ఆ జబ్బు వలన వారి ఆచరణలను సంస్కరించును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఆ తరువాత హజ్రత్ ముఆజ్ "ఓ అల్లాహ్! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ముఆజ్ బిన్ జబల్ విన్నాడనే విషయం ఒకవేళ నీకు తెలిసినచో అతని కుటుంబ సభ్యులందరికి అట్టి జబ్బులో నుండి భాగంను ఇవ్వుము" అని దుఆ చేశారు. ఫలితముగా వారి కుటుంబసభ్యులందరు తాఊన్ భారిన పడ్డారు, చివరికి వారి కుటుంబంలో ఒక్కరు కూడ మిగలకుండా మరణించారు. వారి చూపుడు వేలుపై తాఊన్ గడ్డ అయినప్పుడు దీనికి బదులుగా నాకు ఎర్రని రంగు గల

ఒంటెను ఇచ్చినచో నేను ఏ మాత్రం సంతోషపడను అని అన్నారు.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 371, ముఆజ్ బిన్ జబల్, హదీస్ 22439, ఆలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998).

ఇది సవరణ చేయబడిన అనువాదం. ప్రచురించబడుతుంది. అల్ ఫజల్‌లో కూడ ప్రచురించబడును. అల్ ఫజల్‌లో సరిచేయబడింది కావున మీ ముందు కూడ ప్రస్తావించుచున్నాను.

ఈ సవరణ తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్‌కు చెందిన ప్రస్తావన మిగిలిన భాగం కొనసాగును. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: ఉహద్ యుద్ధం రోజున శరీర అవయవాలను కోసివేసిన స్థితిలో నా తండ్రిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకరావడం జరిగింది. అనగా శరీర అవయవాలు ప్రత్యేకించి ముక్కు, చెవులను కోసివేశారు. వారి పార్థివ దేహాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పెట్టారు. నేను నా తండ్రి ముఖముపై నుండి దుప్పటి తీస్తుండగా ప్రజలు వారించారు. అంతలో ఒక మహిళ ఏడుస్తున్న అరుపులను ప్రజలు విన్నారు. ప్రజలలో ఒకరు ఆ మహిళ అబ్దుల్లాహ్ బిన్ అమర్ కుమార్తె హజ్రత్ ఫాతిమా బిన్తే అమర్ అని తెలిపారు. మరి కొందరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ సోదరి అని అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళతో నీవు ఏడ్వకుము, ఎందుకనగా దేవదూతలు వారిని తమ రెక్కలతో అక్కున చేర్చుకున్నారు అని తెలిపారు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 954-955, దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఈ విధముగా తెలిపారు: ఉహద్ రోజున నా తండ్రి మృత దేహాన్ని తీసుకవచ్చినప్పుడు మా మేనత్త ఏడ్చారు. నేను కూడ ఏడ్చాను. అందుకు ప్రజలు నన్ను ఏడ్వకూడదని ఓదార్చారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఏడ్వకూడదని నివారించలేదు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: మీరు వారిని గూర్చి ఏడ్చినా, ఏడ్వకపోయినా దేవుని ప్రమాణం! మీరు వారిని సమాధి చేయునంత వరకు దేవదూతలు తమ రెక్కలతో వారిని అక్కున చేరుకున్నారు.

(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 956, దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ విషయంలో చాలా భిన్నాభిప్రాయాలు, భేదాలు గలవు. సహి బుఖారికి చెందిన ఒక కథనములో హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఈ విధముగా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో అమరులైన వారిని ఇద్దరు ఇద్దరు వ్యక్తులను ఒకే వస్త్రముతో కప్పిపుచ్చేవారు. ఆ పై వీరిలో ఎవరికి ఖుర్‌ఆన్ ఎక్కువ గుర్తుకు ఉన్నదని ప్రశ్నించేవారు, వారిలో ఒకరిని సూచించినప్పుడు అట్టి అమరుడినే ముందుగా సమాధిలోకి దించేవారు. ఆపై ప్రళయ దినమున వారందరికి తానే సాక్ష్యం అని అన్నారు. వారిని వారి రక్తపు మరకతోనే సమాధి చేశారు, వారికి స్నానం చేయించలేదు, వారికి జనాజ నమాజ్ చదువించలేదు.

(సహి బుఖారి కితాబుల్ జనాయిజ్, బాబు స్వలాత్, అలా షహీదైన్, హదీస్ 1343).

సహి బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: ఆ కథనమును నేను చదివాను. రెండవ కథనములో హజ్రత్ ఉక్బా బిన్ ఆమిర్ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరోజు ఉహద్ ప్రాంతానికి చేరుకొని ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ చదువించారు. బుఖారికి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎనమిది సంవత్సరాల తరువాత ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ చదువించారు.

(సహి బుఖారి కితాబుల్ జనాయిజ్, బాబు స్వలాత్, అలా షహీదైన్, హదీస్ 1344). (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతుల్ అహద్, హదీస్ సంఖ్య 4042).

సునన్ ఇబ్నే మాజాలో హజ్రత్ ఇబ్నే అబ్బాస్ ఇలా తెలిపారు: ఉహద్ యుద్ధ అమరులను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు తీసుకవచ్చేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పది పది మంది అమరుల జనాజ నమాజ్‌ను ఒకేసారి చదువించేవారు. హజ్రత్ హంజా మృతదేహం హుజూర్ (స) వద్దనే ఉండేది, కాని మిగిలిన అమరుల మృతదేహాలను తీసుకెళ్ళి సమాధి చేసేవారు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫిస్సలాత్, షుఅదాఅ వ దఫన్‌హుం, హదీస్ 1513).

సునన్ అబూ దావూద్‌లో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా తెలిపారు: ఉహద్ యుద్ధంలో అమరులైన వారికి స్నానం చేయించలేదు, వారిని వారి రక్తపు మరకలతోనే అనగా గాయాలతోనే సమాధి చేశారు. వారిలో ఏ ఒక్కరికి కూడ జనాజ నమాజ్ చదువించలేదు.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఫి షయీద్, ముగ్‌సిలూ, హదీస్ సంఖ్య 3135)

సునన్ అబూ దావూద్‌కు చెందిన మరొక కథనములో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం హజ్రత్ హంజా మృతదేహానికి తప్ప మరెవరి మృత దేహానికి జనాజ నమాజ్ చదువించలేదు.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఫి షయీద్, ముగ్‌సిలూ, హదీస్ సంఖ్య 3175)

సునన్ తిర్మిజిలోని ఒక కథనములో హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఈ విధముగా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో అమరులైన వారిలో ఎవరి జనాజ నమాజ్ కూడ చదువించలేదు.

(సునన్ తిర్మిజి, అబువాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఅ ఫిల్ ఖతలా, ఉహద్, వ జికర్ హంజా, హదీస్ 1063).

సీరత్ ఇబ్నే హష్షామ్ మరియు సీరత్ హల్బియాలో ఈ విధముగా పేర్కొన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్ ఈ విధముగా చదువించారు, ముందుగా హజ్రత్ హంజా జనాజ నమాజ్ చదువించారు. హుజూర్ (స) జనాజ నమాజ్ కొరకు ఏడు తక్బీర్లు పలికారు. సీరత్ హల్బియాలో మాత్రం నాలుగు తక్బీర్లు అని గలదు. ఆ తరువాత ఒక్కొక్క అమరుడిని తీసుకరావడం జరిగింది. వారిని హజ్రత్ హంజా మృత దేహంతో పాటు ప్రక్కన పడుకోబెట్టారు, ఆ తరువాత హుజూర్ (స) వారి ఇరువురి జనాజ నమాజ్ చదువించేవారు. ఇలా అమరులందరి జనాజ నమాజ్‌ను ఒక్కొక్కసారి చదువించగా, హజ్రత్ హంజా జనాజ నమాజ్ మాత్రం 72 సార్లు చదువించి నట్లు, మరి కొన్ని కథనాల ప్రకారం 92 సార్లు చదువించినట్లు గలదు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 395-396, ఘజ్వాయే ఉహద్, దార్ ఇబ్నే హజమ్, బెహ్రూత్ 2009). (సీరత్ హల్బియా, సంపుటి 2, పుట 337, బాబ్ జికర్ ముఘాజియా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

సీరత్‌కు చెందిన మరొక గ్రంథము దలాయిలే నబువ్వత్‌లో ఈ విధముగా లిఖించబడింది: హజ్రత్ హంజా మృత దేహం ప్రక్కన 9 మంది అమరుల మృతదేహాలను పెట్టేవారు, ఆపై వారందరి జనాజ నమాజ్‌ను కలిపి చదువేవారు, ఆ తరువాత ఆ 9 మందిని తీసుకవెళ్ళేవారు, మరో 9 మంది అమరులను తీసుకవచ్చేవారు, ఇలా అమరులందరి జనాజ నమాజ్‌ను చదువించడం జరిగింది. హుజూర్ (స) ప్రతి జనాజ నమాజ్‌లో 7 తక్బీర్లు పలికేవారు.

(దలాయిలే నబువ్వత్, సంపుటి 3, పుట 287, ఉజాదుల్ హర్బ్, వ మా జహర్‌మినల్ ఆసారి, ఫిల్ హాల్ షుహద, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

సీరతే హల్బియా మరియు దలాయిలే నబువ్వత్‌లో ఉహద్ యుద్ధంలో అమరులైన వారి జనాజ నమాజ్‌ను గూర్చి చర్చించడం జరిగింది. ఆ రెండు గ్రంథాలలో హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ కథనము "అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్‌యుద్ధంలో అమరులైన వారిని రక్తపు

గాయాలతోనే సమాధి చేయమని ఆదేశించారు, వారికి స్నానం చేయించలేదు, వారి జనాజ నమాజ్ చదవలేదు" ప్రామాణికమైన హదీస్‌గా పేర్కొనడం జరిగింది.

(సీరత్ హల్బియా, సంపుటి 2, పుట 338, బాబ్ జికర్ ముఘాజియా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)(దలాయిలే నబువ్వత్, సంపుటి 3, పుట 287-288, .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002). (సహి బుఖారి కితాబుల్ జనాయిజ్, బాబుస్వలాత్ అలా షహిదైన్ హదీస్ 1343).

హ్రజత్ ఇమాం షాఫి ఇలా తెలిపారు: వరుసగా వస్తున్న కథనాలను చూసినచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ అమరుల జనాజ నమాజ్ చదువించలేదని ఎంతో స్పష్టముగా తెలుస్తున్నది. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుల జనాజ నమాజ్ చదువించినట్లు, పైగా హ్రజత్ హంజా జనాజలో 70 సార్లు తక్బీర్లు పలికినట్లు వచ్చిన కథనాలు సరైనవి కావు. అదే విధముగా హ్రజత్ ఉక్బా బిన్ ఆమిర్ కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుల జనాజ నమాజ్ 8 సంవత్సరాల తరువాత చదువించారు అని గలదు. కావున ఈ కథనము ప్రకారం జనాజ నమాజ్ చదువించు ఘటన 8 సంవత్సరాల తరువాత జరిగిన ఘటనయే. నేను ముందుగా తెల్పినట్లు చాలా చర్చలు జరిగాయి. వాటిలో కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను.

(ఫతహ్‌లు బారి, షరహ్ బుఖారి, అల్లామా ఇబ్నే హజర్ ఉస్కలాని, సంపుటి 3, పుట 249, ఖాహిరా 1986).

ఇమాం బుఖారి తమ గ్రంథములో బాబుస్వలాతు అలా షహీద్ అనగా అమరుల జనాజ నమాజ్ అనే ఒక భాగాన్ని ఏర్పాటు చేశారు. ఆ భాగములో కేవలం రెండు హదీస్‌లనే పొందుర్చారు. వాటిలో మొదటి హదీస్ ఈ విధముగా గలదు: హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఈ విధముగా తెలిపారు: ఈ కథనములో స్పష్టముగా గలదు. ఉహద్ అమరులకు స్నానం చేయించలేదు, వారి జనాజ నమాజ్ చదువించలేదు. రెండవ హదీస్ కూడ హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖించినదే. అందులో ఈ విధముగా గలదు: అనిన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం ఖరజ యౌమన్‌ఫసల్లి అలా అహ్‌లే ఉహద్ స్వాలాతు అలా మయ్యుతి. ఒకరోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ ప్రాంతానికి చేరుకున్నారు. ఉహద్ అమరుల కోసం నమాజ్‌ను పోలినట్లుగా జనాజ నమాజ్ చదువించారు. ఈ హదీసే బుఖారిలో మరొక చోట ఘజ్వయే ఉహద్ భాగములో గలదు. అక్కడ కూడ ఈ కథకుడే ఉల్లేఖించారు. వారు ఇలా తెలిపారు: స్వల్లా అలా రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ అలా ఖతల ఉహదన్ బఅద సమాని సినీన్‌కల్ మౌవ్వాదు బిల్ అఖిఅహయ వల్ అమ్వాత్. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ అమరుల కోసం ఎనమిది సంవత్సరాల తరువాత మృతులను, సజీవులను సాగనంపుచున్నట్లుగా జనాజ నమాజ్ చదువించారు.

(సహి బుఖారి , కితాబుల్ జనాయిజ్, బాబుస్వలాత్, అలా ష్షుహదాఅ హదీస్ 1343,1344)

అదే విధముగా అల్లామ ఇబ్నే హజర్ ఉస్కాలాని ఇమాం షాఫి అభిప్రాయమును గూర్చి ఈ విధముగా తెలిపారు: ఇమాం షాఫి భావమేమనగా, ఒకరు మృతి చెందిన చాలా కాలం తరువాత వారి సమాధిపై జనాజ నమాజ్ చదవరు. ఇమాం షాఫి దృష్టిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ మరణ సమయం ఆసన్నమైనదనే విషయం తెలియగానే హుజూర్ (స) అమరుల సమాధుల వద్దకు వెళ్ళి వారికి వీడుక్కోలు పలికారు, వారి కోసం దుఆ చేశారు. వారి ఉన్నత స్థాయి కొరకు దుఆలు చేశారు.

(ఫతహుల్ బారి, షరహ్ సహి బుఖారి, అల్లామా హజర్ ఉస్కలాని, సంపుటి 3, పుట 249, దారుల్ రియాన్, ఖాహ్‌రా 1986).

ఉహద్ అమరులకు శవ వస్త్రాన్ని ధరింపజేయు విషయమును మరియు వారి సమాధి విషయమును గూర్చి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

"మృతుల శవాలను గుర్తించిన తరువాత సమాధి కార్యక్రమము ప్రారంభించారు. ఆ సమయంలో ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరుల శరీరంపై ఉన్నటు వంటి వస్త్రాలను అదే విధముగా ఉండనీయమని, అమరులకు స్నానం చేయించకూడదని, ఒకవేళ ఏ అమరుని వద్దనైన అధిక వస్త్రము ఉన్నచో వారు వేసుకున్న దుస్తువులపై ఆ వస్త్రమును కూడ కప్పుమని ఆదేశించారు. ఆ సమయంలో జనాజ నమాజ్ చదువించలేదు. కావున ఆ ఆదేశం మేరకు అమరులకు స్నానం చేయించకుండానే, జనాజ నమాజ్ చదువించకుండానే అమరులను సమాధి చేశారు. అంతేగాకుండా ఒకే శవ వస్త్రములో ఇద్దరు ఇద్దరు అమరులను చుట్టి వారిని కలిపి ఒకే సమాధిలో సమాధి చేశారు. ఖుర్ఆన్ షరీఫ్ అధిక భాగం గుర్తుచేసిన అమరుని మృత దేహాన్ని ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం వారిని ముందుగా సమాధిలోకి దించేవారు. మరల వారు ఇలా వ్రాసారు: ఆ సమయంలో అమరుల జనాజ నమాజ్‌ను చదువించలేదు, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ మరణ సమయం ఆసన్నమైన విషయం తెలిసిన తరువాత ప్రత్యేకించి ఉహద్ అమరుల సమాధులపై జనాజ నమాజ్ చదువించారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 501-502).

ఈ విషయాన్ని వారు రజి అనేక చారిత్రక గ్రంథాలను ఆధారము చేసుకొని పేర్కొన్నారు. ఇక్కడ స్వల్లా అనే పదానికి నమాజ్ చదువించారు లేదా దుఆ చేశారు అని అనువాదం చేయవచ్చును. కాని ఎంతో బాధతో అమరుల కోసం జనాజ నమాజ్ చదువించారు. అదే విధముగా ఎంతో బాధతో వారి కోసం దుఆలు చేశారు.

హ్రజత్‌జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ మరల ఇలా ఉల్లేఖించారు: ఉహద్ యుద్ధం జరిగిన ఆరు నెలల తరువాత నేను నా తండ్రి కోసం వేరుగా ఒక సమాధి కట్టించి, అందులో నా తండ్రిని సమాధి చేశాను. ఆ సమయం వరకు వారిలో ఎలాంటి మార్పును చూడలేదు, కాని మట్టికి అంటుకొని ఉన్న వారి గడ్డములో మాత్రం కొంత మార్పు వచ్చింది.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 344, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఈ విధముగా తెలిపారు: ఉహద్ యుద్ధ సమయంలో ఇద్దరు ఇద్దరు అమరులను కలిపి ఒకే సమాధిలో సమాధి చేశారు. కావున నా తండ్రితో పాటు మరొక అనుచరుడిని కూడ కలిపి ఒకే సమాధిలో సమాధి చేశారు. ఆరు నెలల తరువాత వారిని వేరుగా మరొక ప్రత్యేక సమాధిలో సమాధి చేయాలనే ఆలోచన నాకు వచ్చింది. అందుకు నేను వారిని ఆ సమాధి నుండి బయటికి తీసి వేరొక సమాధిలో సమాధి చేశాను. ఆ సమయంలో చూడగా సమాధిలోని మట్టి నా తండ్రి శరీర మాంసాన్ని కొంత మేరకు మాత్రమే తిన్నది, మిగిలిన శరీర మాంసం బాగానే ఉన్నది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 425, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఉహద్ యుద్ధం జరిగిన 46 సంవత్సరాల తరువాత హ్రజత్ అమీరే ముఆవియా తన ఖిలాఫత్ కాలంలో ఒక కాలువను త్రవ్వించారు. ఆ కాలువ నీరు ఉహద్ అమరుల సమాధులలోకి ప్రవహించినది. ఆ క్రమంలోనే హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ మరియు హ్రజత్ అమర్ బిన్ జమూఅ సమాధులలోకి కూడ నీరు ప్రవహించింది. వారి సమాధిని త్రవ్వి చూడగా వారిపై రెండు శవ వస్త్రాలు ఉన్నాయి. మరొక కథనములో ఈ విధముగా గలదు: వారి ముఖముపై గాయాలు ఉన్నాయి, వారి చేయి ఆ గాయాలపై ఉన్నది. తరువాత కొనసాగు కథనము చూసి చూడనట్లుగా వదిలి వేయవలసినదే అయినా కూడ మీ ముందు ప్రస్తావించెదను. ఆ కథనము సంతృప్తి కరముగా లేదు. ఈ విషయాన్ని చారిత్రాత్మక గ్రంథాలలో గలదు, పాఠకులు ఆ కథనాన్ని చదువుతుంటారు, కావున ఈ కథనములో కొంత కల్పితము ఉన్నదనే విషయాన్ని తెలియజేయుటకే ఇక్కడ ఆ కథనాన్ని ప్రస్తావించుతున్నాను. ఆ గాయముపై నుండి చేయిని తీయగా రక్తం కారసాగింది. ఇది సరికాదు. కావున వారి చేతిని ఆ గాయాలపై తిరిగి అడ్డుపెట్టారు. ఫలితముగా రక్తం

కారడం నిలచిపోయింది. ఇలాంటి కల్పితాలు కూడ కథనములో చేర్చబడ్డాయి, కావున వాటిని పట్టించుకోకూడదు. జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ మరల ఇలా తెలిపారు: నేను నా తండ్రిని సమాధిలో చూడగా వారు నిద్ర పోతున్నట్లుగా ఉన్నారు. ఇంతకు ముందు ఆరు నెలల తరువాత సమాధి చూసినప్పుడు వారి మాంసాన్ని కొద్ది మేరకు మట్టి తిన్నట్లుగా పేర్కొన్నారు, కాని ఇప్పుడు మాత్రం ఎలాంటి మార్పు రాలేదు, నిద్రిస్తున్నట్లుగా ఉన్నది అని పేర్కొన్నారు.

(అత్తబ్బాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 424, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్, , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, 1990). (కితాబుల్ మఘాజి, సంపుటి 1, పుట 267, ప్రచురణ ఆలిముల్ కుతుబ్, బెహ్రూత్ 1984).

46 సంవత్సరాల వరకు శరీరానికి ఏమి కాకుండా ఉండడం, బొక్కలు చెక్కు చెదర కుండా ఉండడం అసాధ్యం. ఇంత సమయం గడిచిన శరీరంలో మార్పు రాకపోవడం సృష్టి విరుద్ధం.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూసి ఓ జాబిర్! ఎందుకలా బాధగా ఉన్నావు? అని అడిగారు. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నా తండ్రి ఉహద్ యుద్ధంలో అమరులైనారు, కొంత అప్పును మరియు వారి సంతానాన్ని వదిలి వెళ్ళారు అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) నీ తండ్రిని అల్లాహ్‌తో కలిపిన విషయాన్ని గూర్చి నీకు శుభవార్తను అందిస్తున్నాను అని అన్నారు. అందుకు అందించండి ఓ రసూలుల్లాహ్! అని మరల విన్నవించుకున్నాను. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా అందరితో పరదా వెనుక నుండే మాట్లాడినాడు. అనగా ఇప్పటి వరకు అల్లాహ్ తాలా ఎవరితో మాట్లాడినా కూడ పరదా వెనుక నుండే మాట్లాడినాడు. కాని అల్లాహ్ తాలా మీ తండ్రికి ప్రాణం పోసి, ఎదురెదురుగా ఉంటూ మాట్లాడినాడు. ఈ క్రమంలోనే ఓ నా దాసుడా! నీవు నన్ను అడుగుము, నేను నీకు అనుగ్రహిస్తాను అని అన్నాడు. అందుకు మీ తండ్రి ఓ అల్లాహ్! నన్ను తిరిగి భూమిపైకి పంపించుము, నేను మరల నీ మార్గంలో పోరాడుతూ ప్రాణాలు అర్పించెదను అని అభ్యర్థించుకున్నాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు: ఆ సమయంలో హజ్రత్ అబ్దుల్లాహ్ ఓ అల్లాహ్! నేను నీ ప్రార్థనల హక్కును చెల్లించలేదు. కావున నీవు మరల నన్ను భూలోకంలోకి పంపుము. నేను నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెన్నంటే ఉంటూ వారితో కలిసి యుద్ధం చేస్తూ నీ మార్గంలో ప్రాణాలు అర్పిస్తాను అని అభ్యర్థించుకున్నాడు. అందుకు అల్లాహ్ తాలా "ఒకసారి ప్రాణాలు కోల్పోయిన వ్యక్తిని మరల భూలోకానికి పంపకూడదని నేను తీర్మానించాను" అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఓ అల్లాహ్! ఈ విషయాన్ని నా వెనుక ఉన్నవారి వరకు తెలియజేయుము అని అల్లాహ్‌ను విన్నవించుకున్నాడు. అప్పుడు అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేశాడు. వలా తహసబన్నల్లజీన ఖతలూ ఫి సబీలిల్లాహి అమ్వాతన్ బల్ అహయహున్ ఇంద రబ్బిహిం యర్జిఖూన్. (ఆలే ఇమ్రాన్: 170) అనగా దైవ మార్గములో ప్రాణాలు అర్పించిన వారిని మృతులుగా భావించకుము, వారు అమరులుగానే కీర్తించబడుతారు, వారి సంరక్షకుడి నుండి వారికి జీవాధారములు లభిస్తున్నాయి.

(సునన్ తిర్మిజి, అబువాబు త్ఫ్సీరుల్ ఖుర్ఆన్, తఫ్సీర్ ఆలే ఇమ్రాన్. హదీస్ 3010).

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ప్రస్తావనలో కూడ ఈ సూక్తిని నేను వివరించాను. అల్లాహ్ తాలా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్‌తో సంభాషించిన విషయాన్ని వివరిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా ఖిలాఫత్ కంటే ముందు ఒక ఉపన్యాసంలో ఈ విధముగా తెలియజేశారు: ఈ ఘటనలో రకరకాల అద్భుత ఘట్టాలు ఉన్నాయి, ఏ కోణంలో నుండి చూసి ఒక నూతనత్వం కనిపిస్తుంది. మొత్తానికి ఇక్కడ పేర్కొనబడిన విషయాల ద్వారా మనకు తెలియునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ సంరక్షకుడైన అల్లాహ్‌తో క్రమం తప్పకుండా ఎలాంటి అనుబంధం ఉన్నదో, అల్లాహ్ దాసులపై ఎంతటి ప్రేమను కురిపిస్తున్నారో, హుజూర్ (స) మనస్సు దైవస్మరణలో ఎంతగా లీనమైనదో మనకు తెలుస్తుంది. ఈ ఘటనలో ఒక వైపు తన అనుచరుడిపై ప్రేమ మరోవైపు తన సంరక్షకుడైన అల్లాహ్‌తో అనుబంధము కనిపిస్తుంది. సాధారణ స్థితులలో సుమ్మ దనా ఫత దల్లా యొక్క ఉన్నత శిఖరాగ్రిపై ఉన్నటు వంటి ఆ వ్యక్తిత్వం యుద్ధ సమయంలో కూడ ఒకక్షణం కూడ ఎడపాటు కాలేదు. ఒక చూపు రణరంగముపై ఉండగా, మరో చూపు అతి సౌందర్యవంతుడైన అల్లాహ్ రూపంపై గలదు, ఒక చెవి కరుణామయమై అనుచరుల మాటలు ఆలకిస్తుండగా మరో చెవి దైవదూతల సహాయంతో తీయనైన తన దైవ వాఖ్యములను ఆలకించసాగెను. చేతులు కార్యసిద్ధిలో లీనమైనను మనస్సు మాత్రం దైవస్మరణలో పరితపించి పోసాగింది. హుజూర్ (స) అనుచరుల వెన్ను తట్టుచుండగా, అల్లాహ్ తాలా హుజూర్ (స) వెన్ను తట్టసాగెను. అబ్దుల్లాహ్ బిన్ అమర్ మనోకాంక్షను తెల్పుచూ వాస్తవానికి అల్లాహ్ తాలా హుజూర్ (స)కు " అందరి కంటే ఎక్కువగా ప్రేమించే ఓ నా ప్రియుడా! అంతటి ప్రేమను మేము కూడ నీ పట్ల మా దాసులలో స్థిరపరిచాము. ఈ భూలోకంలో నుండి వెళ్ళిపోయినను నీ ప్రేమ వారిని కలిచి వేస్తుంది. రణరంగంలో నిన్ను ఒంటరిగా వదిలి పరలోకం వెళ్ళిపోయామనే ఆవేధన వారిని వెంటాడు తున్నది. నీ మీద ఉన్న ప్రేమ వలన వారికి స్వర్గం కూడ రుచించడం లేదు. పదునైన ఖడ్గాల క్రింద ముక్కలు ముక్కలు కావడమే వారు తమ స్వర్గంగా భావిస్తున్నారు. వారు కేవలం నీతోనే ఉండాలని ఆశిస్తున్నారు, నీ వెన్నంటే ఉండాలని ఆకాంక్షిస్తున్నారు, నీ తోడై ఉండాలని అభ్యర్థిస్తున్నారు" అనే సందేశాన్ని ఇస్తున్నాడు.

హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ మరల ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ అమరుడైన సమయంలో వారికి కొంత అప్పు ఉన్నది. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సహాయం చేయమని కోరాను. అప్పులు ఇచ్చినవారితో కొంత మేరకు తగ్గించుకొనుటకు ఆదేశించమని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించుకున్నాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఈ విషయాన్ని తెలియజేయగా వారు తగ్గించుటకు సుముఖతను చూపలేదు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో వెళ్ళుము!, నీ తోటలో ఉన్నటు వంటి అన్ని రకాల ఖర్జూర పండ్లను వేరు చేయుము, అనగా సైజ్‌ను, రుచిని బట్టి పండ్లను వేరు చేయుము, అజ్వా ఖర్జూర పండ్లను వేరు చేయుము, అజక్ బిన్ జైద్ ఖర్జూర పండ్లను వేరు చేయుము అని ఆదేశించారు, ఆపై కబురు చేశారు. కావున నేను అలానే అన్నింటిని వేరు చేశాను. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆహ్వానించాను, వారు కూడ విచ్చేసారు. ఖర్జూర పండ్ల మధ్యలో లేదా పండ్ల రాసులపై కూర్చున్నారు. ఆ తరువాత అప్పుల వారందరికి ఆ పండ్లను కొలమాణాలతో కొలిసి ఇవ్వమని ఆదేశించారు. కావున నేను అప్పుల వారికి వారి అప్పులకు సమానంగా ఖర్జూర పండ్లను ఇచ్చాను. అయినా కూడ నాకు ఖర్జూర పండ్లు మిగిలాయి. అందరికి ఇచ్చినప్పటికి ఖర్జూర పండ్లలో ఎలాంటి తగ్గుదల రాలేదని నేను గ్రహించాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ తన జ్ఞాపకార్థం హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్‌ను కాకుండా ఆరుగురు కుమార్తెలను వదిలి వెళ్ళారు. మరో కథనములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ తన జ్ఞాపకార్థంగా ఏడు లేదా తొమ్మిది మంది కుమార్తెలను వదిలివెళ్ళినట్లు గలదు.

ప్రస్తావించబడు మరొక అనుచరుని పేరు హజ్రత్ అబూ దజాన. అబూ దజాన పూర్తి పేరు హజ్రత్ సమాక్ బిన్ ఖర్షా. హజ్రత్ అబూ దజాన అన్సార్ వర్గీయులలోని ఖజ్రజ్ తెగకు చెందిన బనూ సఅద కుటుంబానికి చెందినవారు. హజ్రత్ అబూ దజాన తండ్రి పేరు ఖర్షా కాగా మరి కొందరు ఔస్ అని పేర్కొన్నారు. హజ్రత్ అబూ దజాన తల్లి పేరు హజ్మ బిన్త్ హర్మల. వీరు తమ అసలు పేరు కంటే ముద్దు పేరైన అబూ దజానతోనే ఎక్కువ గుర్తింపు పొందారు. హజ్రత్ అబూ దజాన్‌కు ఖాలిద్ అనే ఒక కుమారుడు ఉన్నాడు. ఖాలిద్ తల్లి పేరు అనగా అబూ దజాన భార్య పేరు ఆమ్నా బిన్త్ అమర్. హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనా చేరుకున్నప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మరియు హజ్రత్ అబూ దజానల మధ్య సోదరత్వంను నెలకొల్పినారు. హజ్రత్ అబూ దజాన బదర్, ఉహద్‌లతో పాటు ఇతర అన్ని యుద్ధాలలో రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. హజ్రత్ అబూ దజాన ప్రముఖ ప్రఖ్యాత అన్సార్ అనుచరులలో ఒకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన యుద్ధాలలో వీరికి ప్రముఖ స్థానం గలదు. యుద్ధ సమయంలో హజ్రత్ అబూ దజాన ఎంతో ధైర్య సహసాలను ప్రదర్శించేవారు. గుర్రపు స్వారిలో కూడ చాలా ప్రావీణ్యత గలవారు. వారి వద్ద ఒక ఎర్రని చేతి రుమాలు ఉండేది, దానిని వారు కేవలం యుద్ధ సమయంలోనే తలకు చుట్టుకునేవారు. వారు ఆ ఎర్రని తల రుమాలును తలకు చుట్టుకున్నచో ఇక వారు యుద్ధంనకు వెళ్ళుచున్నారు అని అర్థం చేసుకునేవారు. హజ్రత్ అబూ దజాన సహసవంతులు, వీరులలో పరిగణించబడుతారు. ముహమ్మద్ బిన్ ఇబ్రాహీం తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: హజ్రత్ అబూ దజాన తన ఎర్రని తలపాగ వలన యుద్ధంలో కూడ గుర్తించ బడేవారు. ఆ ఎర్రని తలపాగను వారు బదర్ యుద్ధంలో కూడ చుట్టుకున్నారు. ముహమ్మద్ బిన్ ఉమర్ ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అబూ దజాన ఉహద్ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు యుద్ధంలో నిలకడగా నిలిచారు. మరణించుటకు కూడ సిద్ధముగా ఉంటానని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై బైఅత్ చేశారు. ఉహద్ యుద్ధం రోజున హజ్రత్ అబూ దజాన మరియు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ తమ శక్తి సామర్థ్యం మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసలం వరకు శత్రువులు రాకుండా పోరాడారు. ఆ యుద్ధంలో హజ్రత్ అబూ దజాన తీవ్ర గాయాలకు గురి కాగా, హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ వీరమరణం పొందారు.

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున ఒక ఖడ్గమును చేతపట్టుకొని మన్ యఅఖుజ్ మిన్ని హాజ అనగా ఈ ఖడ్గాన్ని నా నుండి ఎవరు తీసుకుంటారు? అని అడిగారు. అందరు తమ చేతులను పైకి ఎత్తి ప్రతి ఒక్కరు నేను నేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు మరల ఫమన్ యఅఖుజహు బిహఖ్ఖిహి అనగా ఎవరు దీని హక్కును చెల్లించుటకు తీసుకుంటారు? అని అడిగారు. హజ్రత్ అనస్ మరల ఇలా తెలిపారు: రెండవసారి ప్రజలందరు మౌనం వహించారు. అప్పుడు హజ్రత్ సమాక్ బిన్ ఖర్ష్ అనగా హజ్రత్ అబూ దజాన "నేను ఆ ఖడ్గపు హక్కును నెరవేర్చుటకు తీసుకుంటాను " అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అనస్ మరల ఇలా తెలిపారు: అలా వారు ఆ ఖడ్గాన్ని తీసుకొని శత్రువుల తలలను నరికివేసారు. ఇది ముస్లింకు చెందిన కథనము.

మరొక కథనములో ఈ విధముగా గలదు: ఖడ్గపు హక్కు ఏమిటి? అని హజ్రత్ అబూ దజాన ప్రశ్నించెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గంతో ఏ ముస్లింను హతమార్చ కూడదు, శత్రువు ఎదురుపడినప్పుడు భయపడి పారిపోకూడదు. అనగా స్థిరముగా ఉంటూ యుద్ధం చేయాలి. అప్పుడు హజ్రత్ అబూ దజాన " అలా అయినచో నేను ఆ ఖడ్గపు హక్కును నెరవేర్చదను " అని సమాధానం ఇవ్వగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఆ ఖడ్గమును అనుగ్రహించెను. ఫలితముగా వారు యుద్ధంలో శత్రువుల తలలను గాలిలోకి ఎగరవేశారు. ఆ సమయంలో వారు ఈ క్రింది పంక్తులను చదువసాగారు:

అనగా: నేను సఫా అనే ప్రాంతంలో ఖర్జూరపు కొమ్మల వద్ద ఉండగా నా మిత్రుడు నాతో వాగ్దానం చేయించుకున్నాడు. ఆ వాగ్ధానమేమనగా, నేను సైన్యపు వెనుక వరుసలో నిలబడకూడదు, అల్లాహ్ మరియు ప్రవక్త అనుగ్రహించిన ఖడ్గంతో శత్రువులను ఎదురించాలి. హజ్రత్ అబూ దజాన శత్రువులకు అర్థం కాని ఎత్తుగడలను అనుసరిస్తూ శత్రువు సైన్యం మధ్యలోకి చేరుకునేవారు. ఆ దృశ్యాన్ని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: ఇన్న హాజహి మషియ్యతు యబ్ఘుజ్హా అల్లాహు అజ్జవ జల్లా ఇల్లా ఫి హాజ ఇల్ మఖామి. ఈ విధానం కేవలం యుద్ధంలో తప్ప ఇతర సమయాలలో అల్లాహ్‌కు ఏ మాత్రం ఇష్టంలేదు. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ రోజున ఒక ఖడ్గాన్ని చేత పట్టుకొని మన్ యాఖుజ్ హాజ సైఫ్ బి హఖ్ఖిహి ఈ ఖడ్గపు హక్కును చెల్లిస్తూ ఎవరు యుద్ధం చేయుదురు? అని ప్రశ్నించారు. హజ్రత్ జుబైర్ ఇలా అన్నారు. అందుకు నేను లేచి నిలబడి, ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఉన్నాను అని విన్నవించుకున్నాను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా విన్నపాన్ని పట్టించుకోలేదు. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గపు హక్కును చెల్లిస్తూ ఎవరు యుద్ధం చేయుదురు? అని ప్రశ్నించారు. అప్పుడు కూడ ఓ రసూలుల్లాహ్ నేను అని విన్నవించుకున్నాను. అయినా కూడ హుజూర్ (స) నా విన్నపాన్ని పట్టించుకోలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడవసారి ఈ ఖడ్గపు హక్కును చెల్లిస్తూ ఎవరు యుద్ధం చేయుదురు? అని ప్రశ్నించారు. అప్పుడు హజ్రత్ అబూ దజాన అనగా సమాక్ బిన్ ఖర్ష లేచి నిలబడి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఆ ఖడ్గపు హక్కును చెల్లిస్తూ యుద్ధం చేయుదును, కాని ఆ ఖడ్గపు హక్కు ఏమిటో తెలుపమని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) ఈ ఖడ్గముతో ఏ ముసల్మానుడిని హతమార్చకూడదు, ఈ ఖడ్గము చేతిలో ఉండగా శత్రువును చూసి పారిపోకూడదు. వీరోచితముగా పోరడవలెను. హజ్రత్ జుబైర్ మరల ఇలా తెలిపారు: ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గమును హజ్రత్ అబూ దజానకు ఇచ్చారు. యుద్ధానికి వెళ్ళుచున్నప్పుడు తలకు ఎర్రని తలపాగ చుట్టుకోవడం అబూ దజానకు అలవాటు. హజ్రత్ జుబైర్ మరల ఇలా తెలిపారు. అబూ దజాన ఏ విధముగా ఆ ఖడ్గపు హక్కును చెల్లిసారో ఈ రోజు నేను చూడాలి అని సంకల్పించుకున్నాను. యుద్ధంలో అబూ దజానకు ఎవరు ఎదరువచ్చిన వారు శత్రువుల తలలను నరుకుచూ ముందుకు వెళ్ళేవారు. అలా వారు శత్రుసైన్యాన్ని చీల్చి చండాడుతూ పర్వతపు అంచున కూర్చొని డప్పు మ్రోగిస్తూ శత్రువులను ఉత్సాహ్ పరుస్తున్న మహిళల వరకు చేరుకున్నారు. ఆ మహిళలు ఈ క్రింది పంక్తులను పాడుతూ తమ సైనికులను రెచ్చగొట్టుచున్నారు. వాటి అనువాదం ఈ విధముగా గలదు:

మేము వేకువజామున మిరిమిట్లు గొల్పు నక్షత్రముల కుమార్తెలము. మేము మబ్బులపై నడుస్తాము, ఒకవేళ మీరు విజయం సాధించినచో మేము మిమ్ము ఆలింగనం చేసుకుంటాము, మీరు ఒరిగి కూర్చోవడానికి మేము దిండ్లవలె సహకరిస్తాము. ఒకవేళ మీరు వెన్ను చూపి పారిపోయినచో మేము మీ నుండి వేరు అవుతాము. ఎంతగా అనగా ఇకపై మీ మధ్యలో మా మధ్యలో ఎలాంటి ప్రేమ మిగిలి యుండదు.

హజ్రత్ జుబైర్ మరల ఇలా తెలిపారు: నేను వారిని అలా అనుసరిస్తూనే ఉన్నాను. అబూ దజాన తన ఖడ్గాన్ని ఒక మహిళపై ఎత్తినాడు, కాని వెంటనే క్రిందికి దించారు. అందుకు కారణం ను వారు ఇలా తెలిపారు: దేవుని ప్రమాణం! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గపు గౌరవాన్ని కాపాడాను. ఆ ఖడ్గముతో ఒక మహిళను వధించుట నాకు సమంజసం అనిపించలేదు. ఒక మహిళను హతమార్చుటకు నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు

**ఇమామ్ వాఖ్యములు**

**"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

అలైహి వసల్లం ఖడ్గాన్ని ఉపయోగించాలా?. ఈ ఆలోచన రాగానే నేను ఆ ఖడ్గాన్ని క్రిందికి దింపాను. మరొక కథనములో ఆ మహిళ అబూ సుఫ్యాన్ భార్య అయినా హిందా అని పేర్కొనడం జరిగింది. ఇతర మహిళలతో కలసి పాటలు పాడుచున్నది. హజ్రత్ అబూ దజాన ఆ మహిళపై ఖడ్గాన్ని ఎత్తగానే, ఆ మహిళ సహాయం కొరకు గట్టిగా ఓ సహాయకులారా! అని అరిచింది. కాని ఆమెకు సహకరించుటకు ఎవరు ముందుకు రాలేదు. అంతలోనే హజ్రత్ అబూ దజాన తన ఖడ్గమును క్రిందికి దించారు. హజ్రత్ జుబైర్ అందుకు గల కారణాన్ని అడిగి తెలుసుకోగా, “ ఎలాంటి సహాయ సహకారాలు లేని ఒక మహిళను హతమార్చుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గమును ఉపయోగించుట నాకు ఇష్టం లేకుండెను ” అని హజ్రత్ అబూ దజాన సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూ దజాన గారి ఈ ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

యుద్ధానికి ముందు తలపడిన కుస్తి పోటీలో మక్కాకు చెందిన ఖురైష్‌లకు ఓటమి లభించడంతో అవిశ్వాసులందరు ఆక్రోషంతో ఒక్కసారిగా యుద్ధాన్ని ప్రారంభించారు. ముసల్మానులు కూడ తక్బీర్‌ను పలుకుచూ యుద్ధానికి ముందుకు వచ్చారు. ఇరు సైన్యాలు విరోచితముగా పోరడసాగాయి. బహుశా ఆ సమయంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తన ఖడ్గమును పైకి ఎత్తి ఈ ఖడ్గపు హక్కును చెల్లిస్తూ ఎవరు యుద్ధం చేస్తారు? అని ప్రశ్నించారు. అందుకు అనేక మంది అనుచరులు తమ గౌరవార్థం చేతులు ముందుకు చాపారు. వారిలో హజ్రత్ ఉమర్, హజ్రత్ జుబైర్ మరి కొన్ని కథనాలలో హజ్రత్ అబూబకర్, హజ్రత్ అలీలు కూడ ఉన్నట్లు పేర్కొన్నారు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఖడ్గాన్ని వారిలో ఎవరికి ఇవ్వలేదు. పైగా ఈ ఖడ్గపు హక్కును ఎవరు చెల్లిసారు? అని ప్రశ్నించసాగారు. చివరికి హజ్రత్ అబూ దజాన అన్సారి తన చేతిని ముందుకు చాపుతూ ఓ రసూలుల్లాహ్! నాకు అనుగ్రహించుము అని విన్నవించుకున్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఖడ్గాన్ని వారికి అనుగ్రహించారు. హజ్రత్ అబూ దజాన ఆ ఖడ్గాన్ని చేత పట్టుకొని శత్రువు సైనికుల వైపు ఎంతో గర్వముగా నడుస్తూ వెళ్ళారు. వారి నడకను చూస్తూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో అల్లాహ్ తాలాకు ఇలాంటి నడక ఏ మాత్రం ఇష్టంలేదు. కాని యుద్ధ సమయంలో అల్లాహ్‌కు ఇష్టమే అని తెలిపారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గమును తీసుకోవాలనే ఆకాంక్ష కల్గిన హజ్రత్ జుబైర్ పైగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమీప బంధువు అయినందున తమ హక్కుగా భావించే వారు ఆ ఖడ్గం అనుగ్రహించబడక పోవడంతో మనస్సులో కొద్దిగా కలవర పడ్డారు. కాని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ కారణం చేత తనకు ఖడ్గం ఇవ్వకుండా అబూ దజానకు ఇచ్చారో తెలుసుకోవాలనే కుతుహలం మరియు తనలో ఉన్నటు వంటి కలవరాన్ని దూరం చేసుకోవడం కోసం యుద్ధ మైదానంలో తాను అబూ దజాన వెంటనే ఉండి కారణాన్ని గమణించాలని, ఆ ఖడ్గపు హక్కును వారు ఏ విధముగా చెల్లిస్తారో చూడాలని మనస్సులో సంకల్పించుకున్నారు. మరల హజ్రత్ జుబైర్ ఇలా తెలిపారు: అబూ దజాన ఎర్రని తలపాగను తన తలకు చుట్టుకొని, హుజూర్ (స) ఖడ్గమును చేత పట్టుకొని దేవున్ని స్మరించుకుంటూ అన్యారాధుల వరసలలో దూరిపోయారు. వారు ఎటువైపు వెళ్ళిన కూడ అటు వైపు శవాలు కుప్పలు కుప్పలుగా పడిపోవడంను నేను చూశాను. వారి ముందుకు వచ్చిన ఏ శత్రువు కూడ తిరిగి ప్రాణాలతో బయటపడలేదు. అలా వారు శత్రు సైన్యపు ఒక్కొక్క వరసను చీల్చుతూ చివరి వరస వరకు చేరుకున్నారు. చివరి వరసలో ఖురైష్‌ల మహిళలు ఉన్నారు. అబూ సుఫ్యాన్ భార్య హిందా గట్టిగా పాటలు పాడుతూ తమ సైనికులను యుద్ధానికి ప్రేరేపిస్తున్నారు. అలా ఆ మహిళ అబూ దజానకు ఎదురు పడింది. ఫలితముగా వారు ఆ మహిళపై ఖడ్గాన్ని ఎత్తారు. ఆ దృశ్యాన్ని చూసి హిందా తమ వారిని సహాయం కొరకు గట్టి గట్టిగా పిలువసాగింది. కాని ఆమెకు సహకరించుటకు ఎవరు కూడ ముందుకు రాలేదు. మరల హజ్రత్ జుబైర్ ఇలా అన్నారు: అబూ దజాన స్వయముగా తమ ఖడ్గాన్ని క్రిందికి దించారు. అక్కడి నుండి ప్రక్కకు తప్పుకున్నారు. ఆ సమయంలో హజ్రత్ అబూ దజానను “ముందుగా నీవు ఖడ్గాన్ని ఎత్తావు, ఆ తరువాత క్రిందికి దించావు అసలేం జరిగింది? అని ప్రశ్నించగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గముతో ఏ పురుష సహాయ సహకారాలు లేని ఒక మహిళను వదించడం నాకు నచ్చలేదు ” అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ జుబైర్ ఇలా అన్నారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గపు హక్కును నిశ్చయముగా అబూ దజాన చెల్లించారు అని ఆ సమయంలో అర్థం చేసుకున్నాను. బహుశా నేను ఆ హక్కును చెల్లించలేక పోయేవాడిని. అలా నా మనస్సులో ఉన్నటు వంటి కలవరం కూడ దూరమైపోయింది.

ఈ ఘటనను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఉహద్ యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఖడ్గమును చేత పట్టుకొని, ఈ ఖడ్గపు హక్కును చెల్లించు వాగ్దానం చేయువారికి ఈ ఖడ్గమును అనుగ్రహించెదను అని ప్రకటించారు. ఆ ఖడ్గాన్ని తీసుకొనుటకు అనేక మంది అనుచరులు పోటి పడ్డారు. కాని హుజూర్ (స) హజ్రత్ అబూ దజాన అన్సార్‌కు ఆ ఖడ్గాన్ని అనుగ్రహించారు. యుద్ధంలో ఒక చోట మక్కాకు చెందిన శత్రుసైనికులు మూకుమ్మడిగా అబూ దజానపై దాడి చేశారు. అప్పుడు వారు కూడ చాలా విరోచితముగా వారితో పోరాడ సాగారు. అంతలో ఒక సైనికుడు ఎంతో విరోచితముగా ధైర్యమును ప్రదర్శిస్తూ పోరాడడంను చూశారు. వెంటనే వారు తమ ఖడ్గాన్ని ఎత్తి అతనిపై దాడి చేయుటకు ముందుకు వెళ్ళారు. కాని ఆ సైనికుడిపై దాడి చేయకుండానే వెనుతిరిగి వచ్చారు. వారి మిత్రులలో ఒకరు “నీవు శత్రువును ఎందుకు వదిలి వచ్చావు” అని ప్రశ్నించగా, ఆ సైనికుడిపై దాడి చేయుటకు ఖడ్గం ఎత్తగానే ఆ సైనికుడి నోటి వెంట ఒక వాఖ్యము వెలువడింది. తద్వారా ఆ సైనికుడు పురుషుడు కాదు, మహిళ అని గ్రహించాను. అందుకే దాడి చేయకుండా వచ్చాను అని సమాధానం ఇచ్చారు. అందుకు ఆ మిత్రుడు “ సైనికుని వలే ఎంతో విరోచితముగా పోరాడుచున్నప్పుడు వదిలి పెట్టవలసిన అవసరం లేదు కదా?” అని ప్రశ్నించగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహించిన ఖడ్గంతో ఒక మహిళపై దాడి చేయుటకు నా మనస్సు అంగీకరించలేదు అని మరల సమాధానం ఇచ్చారు. మొత్తానికి మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిళలను గౌరవించాలని బోధించేవారు. అందు వలన ఖురైష్‌ల మహిళలు ఎంతో ధైర్యంతో ముసల్మానులకు నష్టాన్ని కల్గించుటకు ప్రయత్నించేవారు. అయినా కూడ ముసల్మాను మహిళలు వారిని భరించేవారు. అబూ దజాన ను గూర్చి ప్రముఖ విమర్శకుడైన సర్ విలియం ముయూర్ ఈ విధముగా వ్రాసారు:

యుద్ధము ఆరంభము కాగానే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఖడ్గము పట్టుకొని ఈ ఖగ్గమును దీని అర్హతతో ఎవరు తీసుకుంటారు అని అడిగిరి. ఉమర్, జుబైర్‌తో పాటు ఇంకా అనేక అనుచరులు తీసుకొనుటకు ఆశించిరి. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరిని నిరాకరించిరి. చివరగా అబూ దుజానా వేడుకొనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అందించిరి. వారు దాని ద్వారా అవిశ్వాసుల తలలు నరకడం మొదలు పెట్టారు. వారింకా ఇట్లు వ్రాశారు. ముస్లిముల భయంకర దాడుల వలన మక్కా సైన్యము మైదానములో నిలబడ లేక పోయెను. ఖురైష్ సైనికులు ఇస్లామీయ సైన్యపు ఎడమ వైపున వెనుక నుండి దాడి చేయాలని అనేక

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
| --- | --- |

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

సార్లు ప్రయత్నించారు. కాని ప్రతి సారి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకంగా నియమించిన యాభై మంది అనుచరుల బాణములు తిని వెనుకకు జరగవలసి వచ్చేది. బదర్ సందర్భమున చూపినటువంటి మృత్యువు, ప్రమాదమును లెక్క చేయని ధైర్యము, వీరోచితమును ముస్లిములు ఉహద్ మైదానములో కూడ ప్రదర్శించిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుకరించిన ఖడ్గముతో తన తల రక్షక కవచంకు ఎర్రటి దస్తి కట్టుకొని అబూ దుజాన మక్కావారిపై దాడి చేస్తున్నప్పుడు వారి సైన్యముల వరుసలలో బీటలు పడుతుండెను. నలువైపుల మృత్యువును వెదజల్లుతుండెను. హంజహ్ తన తలపై పెద్ద పక్షి రెక్కలను వేలాడదీస్తు ప్రతి చోట ప్రత్యేకంగా కనిపిస్తుండిరి. అలీ తన పొడుగాటి, తెల్లటి పతాకముతో, జుబైర్ మెరుస్తున్న తన చక్కటి పసుపు పచ్చటి తలపాగతో ఎలైట్ వీరుల వలె ఎక్కడికి పోయినను శత్రువు కొరకు మరణము, ఆపద సందేశము తీసుకొని వెళ్తుండిరి. తర్వాత ఇస్లామీయ విజయముల హీరోలు శిక్షణ పొందిన దృశ్యములు ఇవే.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించారు. నేను చదివిన ఈ ప్రస్తావన మొత్తం సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో వుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ నుండి తిరిగి వచ్చిన తర్వాత తమ కుమార్తె ఫాతిమాకు తమ ఖడ్గము ఇచ్చి ఓ కుమార్తె! దీని రక్తమును శుభ్రము చేయుమని అనిరి. దీని రక్తమును కూడ శుభ్రము చేయమని హజ్రత్ అలీ కూడ తమ ఖడ్గము ఇస్తు అల్లాహ్ ప్రమాణముగా! నేడు ఇది నాకు చాలా సహకరించిందని అనిరి. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు యుద్ధ హక్కును చెల్లించినచో నిశ్చయముగా సహల్ బిన్ హనీఫ్, అబూ దుజానా కూడ యుద్ధ హక్కును చెల్లించాడు. ఒక కథనములో సహల్ బిన్ హనీఫ్ బదులు హారిస్ బిన్ సమ పేరు ప్రస్తావించబడింది.

జైద్ బిన్ అస్లమ్ ఇట్లనిరి. హజ్రత్ అబూ దుజానా అనారోగ్యానికి గురైనప్పుడు ప్రజలు వారి వద్దకు వచ్చిరి. అప్పుడు వారి ముఖము చాలా ప్రకాశిస్తుండెను. మీ ముఖము ఎందుకు మెరుస్తుందని ఒకరు అడగగా హజ్రత్ అబూ దుజానా ఇట్లనిరి. నా కర్మలలో రెండు కర్మలు నా దృష్టిలో చాలా విలువైనవి, గట్టివి. ఒకటి ఏమనగా నాకు సంబంధించని విషయములలో నేను మాట్లాడను. రెండవదేమనగా నా మనసు ముస్లిముల కొరకు ఎల్లప్పుడు నిష్కపటముగా వుంటుంది. హజ్రత్ అబూ దుజానా యమామా యుద్ధములో అమరులైనారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ముసైలమా కజ్జాబ్ అసత్య ప్రవక్తృత్వ ప్రకటన చేసి మదీనాపై దాడి చేయుటకు సంకల్పించినప్పుడు హజ్రత్ అబూబకర్ అతణ్ణి ఎదురించుటకు హిజ్రి 12వ సం॥లో ఒక సైన్యమును పంపారు. హజ్రత్ అబూ దుజానా కూడ ఈ సైన్యములో పాల్గొన్నారు. హజ్రత్ అబూ దుజానా ఈ యుద్ధములో తీవ్రంగా పోరాడి అమరులైనారు. ప్రాచీన తెగ అయిన బనూ హనీఫలోని అధిక భాగము ముసైలమా కజ్జాబ్ నాయకత్వములో మదీనాకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు పాల్పడెను. వీరికి యమామలో ఒక తోట వుండెను. వారు అందులో ప్రవేశించి యుద్ధము చేస్తుండిరి. ముస్లిములు లోనికి ప్రవేశించుటకు ఎలాంటి అవకాశము లభించలేదు. నన్ను తోట లోపల విసిరివేయమని హజ్రత్ అబూ దుజానా ముస్లిములతో అనిరి. ముస్లిములు అలాగే చేసిరి. కాని లోపలి వైపు పడిపోవడంతో వారి కాలు విరిగి పోయినది. అయినను వారు తోట లోపల ముఖ ద్వారము వద్ద యుద్ధము చేస్తూ అన్యారాధకులను అక్కడి నుండి తోసి వేసిరి. తద్వారా ముస్లిములు లోనికి ప్రవేశించిరి. ముసైలమ కజ్జాబ్‌ను హతమార్చడంలో అబ్దుల్లాహ్ బిన్ జైద్, వహ్షీ బిన్ హరబ్‌తో పాటు హజ్రత్ అబూ దుజానా కూడ పాల్గొనిరి. యమామ రోజు వారు అమరులైనారు. ఒక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబూ దుజానా సఫ్ఫైన్ యుద్ధములో హజ్రత్ అలీ తరపున యుద్ధము చేస్తూ మృతి చెందిరి. కాని ఈ కథనము బలహీనమైనది. మొదటి కథనమే ఎక్కువ సరియైనది, అధికంగా చెప్పబడుతుంది. హజ్రత్ అబూ దుజానాకు సంబంధించిన మరి కొన్ని విషయములను కూడ నేనిక్కడ ప్రస్తావించదలచితిని. ఇంతకు ముందు కూడ కొన్ని విషయములు ప్రస్తావించాను. అబూదుజానా అన్సారి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస రాక ముందే వారు ఇస్లాం స్వీకరించిరి. మదీనా నివాసులు. బదర్ యుద్ధములో పాల్గొను సత్కారము వీరికి కూడ లభించినది. అతి గొప్ప ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉహద్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము కూడ వీరికి లభించినది. యుద్ధము తారుమారైనప్పుడు అనగా మొదటి ముస్లిములు విజయము సాధిస్తుండిరి, కాని ఒక ప్రదేశమును ముస్లిములు వీడినందున అవిశ్వాసులు మరల దాడి చేసిరి. కావున యుద్ధము తారుమారై ముస్లిములకు వ్యతిరేకంగా మారినది. అప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వున్నటువంటి అనుచరులలో హజ్రత్ అబూ దుజానా కూడ వుండిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించుటలో వీరు తీవ్రంగా గాయపడ్డారు కూడ. కాని గాయాలైనను వారు వెనక్కి జరగ లేదు. ఒకసారి అనారోగ్యములో తమ సహచరునితో ఇట్లనిరి. బహుశ నా రెండు సత్కర్మలను అల్లాహ్ తఆలా ఆమోదించును. ఒకటి ఏమనగా నేనెన్నడు అనసవర మాటలు మాట్లాడను. రెండవది చాడీలు చెప్పను. ఒకరి వెనుక అతని గురించి మాట్లాడను. రెండవదేమనగా ఏ ముస్లిం కొరకు నా మనసులో కుట్ర, కోపము లేదు. ఇక్కడ వీరి ప్రస్తావన ముగిసినది.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. వీరిలో ఒకరు అమరులు కూడ వున్నారు. వారిని కొద్ది రోజుల క్రితం హతమార్చారు. గౌ॥ మహ్‌బూబ్ ఖాన్ గారు తండ్రి సయ్యద్ జలాల్ గారు జిల్లా పిశావర్. మహ్‌బూబ్ ఖాన్ గారిని వ్యతిరేకులు 8 నవంబర్ 2020 తేదీన ఉదయం 8 గం॥లకు షేఖ్ ముహమ్మద్ ఖాన్ పిశావర్‌లో ఫైరింగ్ అమరులుగా మార్చారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వివరములు ఇట్లు గలవు. మహ్‌బూబ్ ఖాన్ 6 నవంబర్ తేదీన ఖుష్‌హాల్ టౌన్ పిశావర్ నుండి తమ కుటుంబముతో కలిసి ప్రక్కనే వున్న పట్టణము షేఖ్ ముహమ్మదిలో నివాసముంటున్న తమ మనుమరాలిని కలిసేందుకు వెళ్ళిరి. 8 నవంబర్‌కు తిరిగి రావడానికి ఇంటి నుండి బయలు దేరిరి. బస్ స్టాప్ వద్దకు చేరుకోగానే గుర్తు తెలియని వ్యక్తులు వెంబడించి ఫైరింగ్ చేసిరి. ఒక గోళి తల వెనుక భాగాన తగిలినది. మరొక గోళి ముందటి నుండి వెళ్ళిపోయినది. కావున సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. సంఘటన తర్వాత హంతకులు పారిపోయారు. ఒక్కడే వుండెను. అతడు పారిపోయెను. అమరుని వయసు సుమారు 80 సం॥లు వుంటుంది. అమరులు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ నుండి 2002వ సం॥లో సూపరింటెండెంట్ అధికారి హోదాలో పదవి విరమణ పొంది పెన్షనర్‌గా జీవితము గడుపుతుండిరి. అమరుని తండ్రి సయ్యద్ జలాల్ గారు 1930వ సం॥లో బైఅత్ చేసిరి. అమరులు జన్మతః అహ్మదీయులు. అమరులు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. తహజ్జుద్ క్రమం తప్పకుండా చదివేవారు. మంచితనము, సహానుభూతి, ఆతిథ్యముతో పాటు దాతృత్వములో ప్రత్యేక స్థాయికి చేరి వుండిరి. ప్రచారము పట్ల అతి ఉత్సాహము కలిగి వుండిరి. సత్య సందేశము అందించుటకు ఎల్లప్పుడు ముందు వరుసలో వుండేవారు. జాగ్రత్తగా వుండాలని ఎప్పుడైనా వారికి చెప్పబడినచో వారి ఏకైక సమాధానము ఇట్లుండేది. ఇప్పుడు ఎలాగూ దైవ సన్నిధికి చేరే సమయము వచ్చినది. అమరత్వము లభించినచో సత్కారమగును. అమరత్వము పొందు వారి ఈ కోరిక కూడ పూర్తి అయినది. మహ్‌బూబ్ ఖాన్ గారి సతీమణి మి'రాజ్ బేగం గారికి గల మరో సత్కారమేమనగా వారి తండ్రి ముహమ్మద్ సయీద్ గారు, చిన్నాన బషీర్ అహ్మద్ గారు 1966 సం॥లో అమరులైనారు. ఆ సత్కారము ఇప్పుడు వారి భర్తకు లభించినది. ఇలా వారు ఒక అమరుని కుమార్తె, అమరుని సోదరుని కుమార్తె, ఒక అమరుని భార్య.

వీరికి గుర్తుగా వీరి భార్య మి'రాజ్ బేగంతో పాటు ఇద్దరు కుమారులు వున్నారు. మునవ్వర్ గారు, ఫజల్ అహ్మద్ గారు. ఇద్దరు కుమార్తెలున్నారు. జకియ్యహ్ బేగం, వహీదహ్ బేగం. కుమారుల ద్వారా ఇద్దరు మనుమళ్ళు, మనమరాళ్ళు వున్నారు, కుమార్తెల ద్వారా ఆరుగురు మనుమళ్ళు, నలుగురు

మనమరాళ్ళు వున్నారు. వారి చిన్న కుమారుడు మైక్రో బయాలోజీలో పి.ఎచ్.డి చేశారు. వారు ఆస్ట్రేలియాలో వుంటారు. మరొకరు జర్మనీలో వుంటారు. ఫజల్ అహ్మద్ గారు. వారు కూడ విద్యావంతులే. ఎమ్.ఏ.ఇంగ్లిష్ చేశారు. వారి కుమారులు మునవ్వర్ ఖాన్ గారిట్లు తెలిపారు. మహ్బూబ్ ఖాన్ గారు తమ ప్రాంతములో శాంతి స్థాపన కొరకు ఎల్లప్పుడు కృషి చేసేవారు. కొన్ని సందర్భాలలో రెండు పక్షముల మధ్య సంధి ఏర్పరచుటకు తమ వద్ద నుండి డబ్బులు సైతం చెల్లించేవారు. నిరుపేదలు, నిరాశ్రయుల సహాయము కొరకు వారు ప్రతి రోజు సిద్ధముగా వుండేవారు. తమ అవసరాల కొరకు ప్రజలు నిస్సంకోచంగా వారిని ఆశ్రయించేవారు. వారి సహాయము కొరకు వారు తప్పక తమ వద్ద కొంత నగదు, ధాన్యము నిలువ వుంచుకునేవారు. అతి వినయులు, మౌనముగా వుండే వ్యక్తులు. అతి సహనశీలురు, ఇతరుల బాధలను గ్రహించేవారు, అనుక్షణం వారికి సహాయము చేయుటకు సిద్ధముగా వుండేవారు. అల్లాహ్ తఆలా అమరుని స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి కటుంబ సభ్యులు కూడ వారి సత్కార్యములను కొనసాగింతురు గాక!

రెండవ జనాజా ఫఖర్ అహ్మద్ ఫరుఖ్ మురబ్బి సిల్సిలహ్ గారిది. పాకిస్తాన్‌లో వుండిరి. 1 నవంబర్ 2020వ తేదీన సుమారు సాయంత్రము ఆరుంబావు గం॥లకు తమ కుమారులు ఇహ్తిషామ్ అబ్దుల్లాహ్‌తో కలిసి అహ్మద్ నగర్ నుండి వస్తుండగా ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. ఘోరమైన రోడ్డు ప్రమాదం వలన తండ్రి, కుమారులు ఇద్దరు సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. ఫఖర్ గారి తండ్రి సైపుర్రహ్మాన్ గారు స్వయంగా బైఅత్ చేసిరి. వారి కుటుంబములో అంతకు ముందు ఎవరు అహ్మదీయులు లేకుండిరి. 1968 సం॥లో వారు బైఅత్ చేశారు. ఇలా వారు తమ కుటుంబములో ప్రథమ అహ్మదీయులుగా మారారు. 1996 సం॥లో వీరు జామిఅహ్ అహ్మదియ్యహ్ రబ్వా నుండి విద్యను పూర్తి చేసుకొన్నారు. పాకిస్తాన్‌లో వివిధ ప్రాంతములలో సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. అనంతరం ఫఖర్ గారిని ఆయురి కోస్ట్ పశ్చిమ ఆఫ్రీఖాకు పంపబడ్డారు. గత ఎనిమిది సంవత్సరముల నుండి వీరు అహ్మద్ నగర్‌లో మురబ్బి సిల్సిలహ్‌గా సేవలందించు అనుగ్రహము పొందుతున్నారు. వీరి వివాహము అలీ అస్ఘర్ గారి కుమార్తె తాహిరహ్ ఫఖర్ గారితో అయినది. వీరికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడుండెను. కుమారుడు ఇహ్తిషామ్ అబ్దుల్లాహ్ తమ తండ్రితో పాటు ప్రమాదములో మృతి చెందాడు. ఇప్పుడు వారి వెనుక వారి భార్య, నలుగురు కూతుర్లు వున్నారు. ఇంకా తల్లి కూడ వున్నారు. ఇంకా సోదరులు, అక్కా చెల్లెళ్లు వున్నారు. వారి కుమార్తెలు వజీహ్, అమ్తుస్సబూహ్, అజీజహ్ ఖాఫియహ్ ఫఖర్, సమ్రీన్ ఫఖర్, మెహ్రీన్ ఫఖర్. ఫఖర్ గారి భార్య తాహిరహ్ గారిట్లు వ్రాశారు. మా వివాహము అయినప్పుడు మురబ్బి గారు ఖుశాబ్‌లోని ఒక గ్రామములో నియమించబడిరి. నేను అక్కడికి చేరుకున్నప్పుడు వారు నాకు మురబ్బి భార్య బాధ్యతల గురించి వివరించారు. ఇప్పుడు నువ్వు కూడ నాతో పాటు జీవితము అంకితము చేశావు. కావున నాతో పాటు నువ్వు కూడ జమాఅత్ పనులలో ఉత్సాహముతో పాల్గొనవలెను. ఇలా శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు బదీన్‌కు బదిలి అయ్యారు. మురబ్బి గారు మొదట వెళ్ళారు. కొంత కాలము తర్వాత నేను వెళ్ళాను. నేను ముందుగానే సమాచారము పంపి అక్కడికి వెళ్ళాను. కాని మురబ్బి గారు కేంద్రములో అనగా ఇంట్లో లేకుండిరి. నేను మస్జిద్ ఆవరణలో ఎండలో బయట కూర్చున్నాను. ఒక ముఅల్లిమ్ గారి సతీమణి అనారోగ్యముతో వున్నందున ఆమెకు రక్తము దానము చేయుటకు మురబ్బి గారు వెళ్ళి వుండిరి. తిరిగి వచ్చిన తర్వాత నేను పగలంతా ఎండలో కూర్చున్నాను. ఇంత సుదీర్ఘ ప్రయాణము చేసి నేను వస్తున్నానని మీకు తెలిసినను మీరెందుకు పోయారు అని అడగగా చాలా ముఖ్యమైన పని వుండెను. ఇలా త్యాగము చేయాలని నన్ను సముదాయించారు. ఆయురి కోస్ట్ వెళ్ళినప్పుడు అక్కడ కూడ వీరు ధార్మిక సేవతో పాటు చాలా ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఎల్లప్పుడు భార్యా పిల్లల కంటే ధర్మమునకే ప్రాధాన్యతనిచ్చారు. వీరి భార్య ఇట్లనిరి. నేను ఒకసారి అనారోగ్యానికి గురైనాను. కుమార్తె జన్మించు సమయమది. మురబ్బి గారు వైద్య శిబిరం నిర్వహణకు వెళ్ళి యుండిరి. వైద్యుడు ఇబ్బంది కలుగవచ్చునని చెప్పెను. అయినను నువ్వు ఒక జీవిత సమర్పితుని భార్యవు, అల్లాహ్ తఆలా కరుణించును. నీకు ఏమి కాదు అని చెప్పి మురబ్బి గారు వెళ్ళిపోయారు. సారాంశమేమనగా మురబ్బి గారు ప్రతి స్థితిలో ధర్మమునకు భార్యా పిల్లల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఆతిథ్యము, ప్రజా సేవ, ధార్మిక సేవ చేసేవారు. తమ వారినే కాకుండా, పరాయా వారిని కూడ ప్రేమించేవారు. పిల్లలతో స్నేహ పూర్వక సంబంధముండెను. కుటుంబ లేదా వంశ లేదా జమాఅత్ లేదా జమాఅతేతర సభ్యుల సమస్య ఏది అయినను ఎంతో చక్కగా పరిష్కరించేవారు. మీరు జీవిత సమర్పితుని పిల్లలని, ఒక మురబ్బి సంతానమైనందున మీరెల్లప్పుడు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇవ్వవలెనని, మంచి ఆదర్శమును చూపవలెనని పిల్లలకు హితబోధ చేసేవారు.

ఆయురి కోస్ట్‌లో మురబ్బిగా వున్నటువంటి వాసిఫ్ గారిట్లు తెలిపారు. ఫఖర్ గారు ముబల్లిఘ్‌గా ఆయురి కోస్ట్‌కు వచ్చిరి. చాలా కలిసి మెలిసి వుండేవారు, ముఖముపై ఎల్లప్పుడు చిరునవ్వు, మంచి శిక్షణ గల వ్యక్తి. వారి వ్యక్తిత్వములోని ప్రత్యేక విషయము ప్రతి ఒక్కరిని ఆకిర్షంచు సంభాషణ. ఎవరితో కలిసినను వారిని తమ వారిగా మార్చుకునేవారు. ఐదు సంవత్సరముల వరకు ఓమో రీజన్‌లో ముబల్లిఘ్‌గా సేవలందించారు. సత్ప్రవర్తనలు, సహానుభూతి వలన చిన్నా పెద్దా ప్రతి ఒక్కరికి వారితో సంబంధము ఏర్పడెను. వారిని సదా స్మరించుకుంటారు. జల్సా సాలానా కొరకు వెళ్ళడానికి కొందరు బీదలకు కిరాయ కూడ ఎవరికి తెలియకుండా చెల్లించేవారు. వారు అక్కడ వున్నంత వరకు వారి రీజన్ హాజరి మొదటి స్థానంలో వుండెను. అక్కడ ఔమారో హారూన్ నామము గల ఒక లోకల్ ముఅల్లిమ్ గారున్నారు. వారు కూడ ఇట్లు తెలిపారు. రెండున్నర సంవత్సరములు నేను వారితో కలిసి పని చేశాను. సోదరుల వలె నాకు సహకరించారు. నేను గుర్తుంచుకున్న ప్రత్యేక విషయమేమనగా వారు ఎంతో శ్రామికులు, ఉత్సాహముతో పని చేసే ముబల్లిఘ్. ప్రతి పని ఎంతో బాధ్యతాయుతంగా కష్ట పడి చేసేవారు. త్వరగా పని పూర్తి చేయాలనే ఆలోచన వుండేది. అది ప్రచారపరమైన పని కావచ్చును, చందా వుసూలు చేయుట కావచ్చును, జల్సా సాలానా సన్నాహాలు కావచ్చును. ప్రచార ఉత్సాహము ఎంత వరకుండెననగా ప్రతి గ్రామములో జమాఅత్ సందేశము త్వరగా చేరాలని ఆశించేవారు. అల్లాహ్ తఆలా కీర్తి శేషుని స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి కుమార్తెలు, భార్యకు సంరక్షకుడిగా వుండుగాక! భవిష్యత్తులో వారిని ప్రతి ఇబ్బంది, కష్టము నుండి రక్షించుగాక!

మూడవ జనాజ మురబ్బి గారి కుమారుడు ఫఖర్ అహ్మద్ ఫఖర్ గారి కుమారుడైన ఇహ్తిషామ్ అబ్దుల్లాహ్‌ది. నేను చెప్పినట్లు ఇతను కూడ తన తండ్రితో పాటు ప్రమాదములో మృతి చెందాడు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇతడు వఖ్ఫె నౌ పవిత్ర పథకములో చేరాడు. ప్రస్తుతం ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరములో చదువుతుండెను. ఇతను వసియ్యత్ చేయలేదు. అనగా వసియ్యత్ పత్రము పూరించాడు కాని ఇంకా కార్యాలయములో అందించలేదు. కాని పత్రము నింపి వున్నచో కార్పర్దాజ్ దీనిని ముందుకు సాగించవచ్చును. తల్లి ఇట్లు తెలిపారు. నా కుమారుడు చాలా విశిష్టతలు కలిగి వుండెను. మంచి సత్కార్యుడు, విధేయుడు, వఖ్ఫె నౌ పథకములో వున్నాడు, నమాజులను క్రమం తప్పకుండా చదివేవాడు. వీరి వీధి జయీమ్ ఖుద్దాముల్ అహ్మదియ్యహ్ గారి ప్రతి ఆదేశమును పాటించేవాడు. విధులను చాలా ఆనందముతో నిర్వహించే వాడు. ఇతడు మృతి చెందిన రోజు కూడ మస్జిద్‌లో డ్యూటీ ఇస్తుండెను. అల్లాహ్ తఆలా మృతునితో కురణ, దయతో వ్యవహరిస్తు స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో జనాజ గౌ॥ డా॥ అబ్దుల్ కరీమ్ తండ్రి అబ్దుల్లతీఫ్ రబ్వా గారిది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్తాన్‌లో ఎకనామిక్ అడ్వయిజర్‌గా పదవి విరమణ పొందిరి. వీరు 14 సెప్టెంబర్ తేదీన 92 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ అలీ గారి మనుమలు. ఖాదియాన్ తాలీముల్ ఇస్లాం కళాశాలలోని మొదటి బ్యాచ్‌లో వీరు కూడ వుండిరి. దేశ విభజన తర్వాత కళాశాల లాహోర్‌కు మారినప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల విద్యార్థిగా పంజాబ్ యూనివర్సిటి నుండి ఎమ్.ఏ. చేశారు. అప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల నుండి ఒక్కరే మొత్తం యూనివర్సిటి లో వీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్తాన్ నుండి స్కాలర్‌షిప్ పొంది వాషింగ్టన్ యూనివర్సిటిలో ఎకనామిక్స్‌లో పి.ఎచ్.డి. చేయుటకు అమెరికా వెళ్ళారు. అక్కడ కూడ మస్జిద్ ఫజల్‌లో నివాసమున్నారు. అక్కడ తీరిక దొరికినప్పుడల్లా ప్రచారములో లీనమైపోయేవారు. డాక్టర్ గారికి పాకిస్తాన్‌తో చాలా ప్రేమ వుండెను. వారు తమ ఉద్యోగ జీవితములో ప్రపంచ బ్యాంక్ లాంటి అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేసినను సదా పాకిస్తాన్‌లో నివాసముంటూ పని చేయాలని ఎన్నుకొన్నారు. సుదీర్ఘ కాలము వరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్తాన్‌లో పని చేశారు. సలహాదారునిగా, అడ్వయిజర్‌గా పదవి విరమణ పొందారు. వారు తమ కాలములో ఐ.ఎమ్.ఎఫ్. మరియు ఏషియన్ డెవెలెప్‌మెంట్ బ్యాంక్ లాంటి సంస్థలతో కలిసి చాలా దేశీయ, విదేశీ కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేసుకున్నారు. కోశాగార మంత్రాలయములో కూడ కొంత కాలము వరకు పని చేశారు. ఒక ప్రత్యేక బడ్జెట్ సైతం వారి పర్యవేక్షణలో సిద్ధమైనది. వారు రెండు సంవత్సరముల కొరకు ఐ.ఎమ్.ఎఫ్. తరపున సూడాన్ ప్రభుత్వ ఆర్థిక స్థితులను పరిష్కరించుటకు ఖుర్తూమ్ పంపబడ్డారు. పదవి విరమణ పొందిన తర్వాత జమాఅత్ కొరకు సేవ చేయాలనే ఉద్దేశముతో రబ్వాలో నివాసముండుటకు ప్రాధాన్యతనిచ్చారు. కావున ఆర్థిక, ధార్మిక విషయములు ఎదురైనప్పుడు వారితో సలహాలు తీసుకోబడేది. ఈ కమిటి నియమించబడినప్పుడు నేను కూడ ఇందులో భాగంగా వారితో సలహాలు తీసుకున్నాను. చాలా మంచి సలహాలు ఇచ్చేవారు. ఈ విషయములో మంచి సలహాదారులు. మంచి వ్యాసములు వ్రాసేవారు. వారి ప్రతి పరిశోధన చాలా లోతుగా వుండేది. ఇందుకు వారు ఆచరణాత్మకంగా పరిష్కారము చూపేవారు. వారి కొన్ని పుస్తకములు కూడ వున్నాయి. వాటిలో "ఇస్లాం ప్రాథమిక అంశములు" అనే పుస్తకము ఆంగ్లములో వుంది. "ఇస్లాం తత్వము, ఆర్థిక సూత్రములు" అనే పుస్తకము కూడ అంగ్లములో వుంది. "వడ్డీ నిషేధము" ఇది ఉర్దులో వుంది. "ఆహార సాధన" ఇది కూడ ఉర్దులో వుండి. 1989 సం॥లో వీరు రిటైర్మెంట్ తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె పిలుపు మేరకు జీవితము అంకితము చేసి తాష్ఖంద్ యూనివర్సిటిలో ఆర్థిక శాఖ పాఠాలు బోధించుటకు ఉజ్బెకిస్తాన్ వెళ్ళిపోయిరి. అక్కడ ఆరు నెలలు సేవలందించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె తాకట్టు, వడ్డీ సమస్యల గురించి గ్రహించుటకు ఒక కమిటి ఏర్పాటు చేసిరి. అందులో విద్యావంతులు, నిపుణులు కూడ వుండిరి. దీనికి ఒక సబ్ కమిటి కూడ వుండెను. అందులో వీరు కూడ సభ్యులు. ఇందులో కొంత కాలము వరకు నేను కూడ పని చేశాను. నేను చెప్పినట్లు వారు ప్రతి విషయము పట్ల ఎంతో ఆలోచన, గట్టి నిదర్శనములతో మాట్లాడేవారు. అనేక వ్యాసములు వ్రాసి వారు నాకు కూడ పంపారు. వడ్డీ వ్యాపారము గురించి చాలా మంచి మంచి ఆంశములు వున్నాయి. వీటిపై ఇంకా గ్రహించబడును. ఇన్ షా అల్లాహ్. వడ్డీ వ్యవస్థకు విరుద్ధంగా ఏర్పాటు చేయబడే వ్యవస్థ గురించి వీరి కొన్ని అభిప్రాయములు కూడ చేర్చబడవచ్చును. అల్లాహ్ తఆలా కీర్తి శేషవుని స్థాయి అంతస్థులను పెంచు గాక! వారి సంతానము కూడ వారి పుణ్యములను ఆచరించుటకు అనుగ్రహించు గాక!

---ఖుత్బా సానియా---

(1వ పేజి తరువాత)

ఆ ఆరోపణ ఏమిటనగా, ఖుర్‌ఆన్ కరీంలోని మక్కాలో అవతరించి ఆధ్యాయాలలో అధిక శాతం స్వర్గపు స్త్రీలను గూర్చి ఎంతో ఉత్సాహంతో ప్రస్తావించడం జరిగింది. కాని మదీనాలో అవతరించిన ఆధ్యాయాలలో ఒకటి రెండు చోట్లనే అది కూడ ఎంతో సంక్షిప్త పదాలతో విశ్వాసులకు స్వర్గంలో పవిత్ర స్త్రీలు భార్యలుగా బహుక రించబడును అని మాత్రమే పేర్కొనడం జరిగింది.

దీని ద్వారా (నవూజ్ బిల్లాహ్ మిన్ జాలిక్) వారు తీసిన అర్థమేమనగా, మక్కాలో హుజూర్ (స) కు ఒక భార్య మాత్రమే ఉన్నది. ఆమే కూడ వయస్సు రీత్యా పెద్దది. కావున ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు మహిళల ఆలోచనలు అధికముగా వచ్చేవి. కాని వారు (స) మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత అనేక మంది పిన్నవయస్కులు గల భార్యలు లభించినందున వారి కోరికలు తీరిపోయాయి. కావున వారికి ఆలోచనలు కూడ తక్కువగానే వచ్చాయి.

నా దృష్టిలో సర్‌విలియం ఈ ఆరోపణ చేయడానికి గల కారణం అతనికి పవిత్ర ఖుర్‌ఆన్ చూపించిన అద్దంలో అతడు తన ముఖమునే చూసుకున్నాడు. ఆపై రెవరండ్ హేరి తన ఫాద్రీల కథనాల వలన అసూయను వెళ్ళగక్కాడు. నాకు వీరిని చూస్తే ఆశ్చర్యం ఎందుకు కల్గుతుందనగా, వీరు తమకు తాము విద్యావంతులమని, సాంప్రదాయం గలవారని ప్రకటనలు చేసుకుంటూ కోట్లాది ప్రజల మార్గదర్శకుడిపై ఊహాగానాలతోనే ఈ రకంగా దాడులు చేస్తున్నారు. వాస్తవంగా చూసినచో వారి గుణగణాలే చాలా నీచముగా దిగజారిపోయాయి. అంతేగాకా వారు అథములుగా మారిపోయారు. వారిని చూసినచో మానవ జాతికే సిగ్గు వేస్తుంది. నేడు క్రైస్తవులు ప్రపంచాన్ని పాలిస్తున్నారనే భావనల వలనే వారు ఇంతకు తెగించుటకు సహసించారు. ముసల్మానులు ప్రపంచాన్ని శాసించినప్పుడు, క్రైస్తవులకు భిన్నముగా నేడు ఉన్నటు వంటి ముసల్మానుల దుస్థితి కంటే నాడు ముసల్మానులకు భిన్నముగా ఉన్న క్రైస్తవులు అత్యంత దుర్భర స్థితిలో ఉన్నప్పటికి కూడ ఏ ముస్లిం వారి ఏసు మసీహ్‌పై ఎలాంటి ఆరోపణలు చేయదు. అయినా కూడ క్రైస్తవులకు సిగ్గురాదు. ముసల్మానులు వేలాది సంవత్సరాల పాటు క్రైస్తవ రాజ్యాలను పాలించినప్పటికి వారి నాయకులను ఎంతో గౌరవించారు. కాని ఈ క్రైస్తవులు కేవలం రెండు మూడు వందల సంవత్సరాలు పరిపాలన కొనసాగించగానే వారిలో ఎక్కడలేని గర్వం అహంకారంలు పుట్టుకొచ్చాయి. అందుకే వారు ప్రవక్తలకే నాయకుడైన ఆ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై రాబందువుల వలే ఇలాంటి ఆరోపణలు, దాడులు చేస్తున్నారు. ఏసు మసీహ్‌కి వ్యతిరేకముగా ఎన్నడు ఎలాంటి ఆరోపణలు చేయని ముసల్మానుల ఉపకారాన్ని కూడ కనీసం గుర్తుంచుకోకపోవడం చా లా దురదృష్టకరం. నిజానికి ముసల్మానులు ఒకవేళ ఆరోపణలు చేయదలచినచో క్రైస్తవులు ఆः హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై చేసిన ఆరోపణల కంటే ఎక్కువ ఆరోపణలు ఏసు మసీహ్‌పై చేయగలరు. (తఫ్సీరే కబీర్, సంపుటి 1, పుట 252, ప్రచురణ ఖాదియాన్, 2010).

---

(1వ పేజి తరువాత చదువుము).

సాధారణ జబ్బుతో మరణించినను ప్రజల హృదయాలలో ఒక భయం పట్టుకుంటుంది. రెండు మూడు రోజుల వరకు ఆ భయం అలానే పట్టుకొని ఉంటుంది. ఆ తరువాత మరల వారు యదావిధిగా నవ్వుచూ, ఆడుతూ, పాడుతూ ఉంటారు. చనిపోయిన వ్యక్తిని సమాధుల గడ్డలో, స్మశానంలో పూడ్చిపెడతారు కాని, మనం కూడ చివరికి ఒక రోజు మరణించి దేవుని సన్నిధికి చేరుకుంటాము అనే ఆలోచనయే వారికి కలుగదు. కావున ఇలాంటి సాధారణ మరణాల వలన ప్రజలు భయభ్రాంతులకు గురి కావడం లేదనే విషయాన్ని కూడ దేవుడు గ్రహించాడు. ...... అందుకే ఇలా వాటికి ప్రత్యమ్మయాలను ఎంచుకున్నాడు. తవూన్ వంటి మహామ్మారితో వారిని భయపెట్టు చున్నాడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 233–234, ప్రచరణ ఖాదియాన్ 2018)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦੀਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 17 DEC 2020 Issue No. 51.

MANAGER
SHAIK MUJAHID
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

సృష్టికి, అతని ప్రాణకోటితో పారదర్శకముగా వ్యవహరించుట ఒక అద్దము వంటింది. తమ సోదరుల విషయంలో పారదర్శకతతో వ్యవహరించని వ్యక్తి అల్లాహ్ హక్కులను కూడ నెరవేర్చని వాడగును. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 407)

మరల వారిట్లు ఉపదేశించిరి: “ ధర్మశాస్త్రములో కేవలం రెండు మాత్రమే అతి పెద్ద ఆదేశములు గలవు. వాటిని ఆచరించుట మానవుని కర్తవ్యం. ఒకటవది దేవుని హక్కులను చెల్లించడం, రెండవది అతని దాసుల హక్కులను చెల్లించడం. దేవుని హక్కు అనగా, అల్లాహ్ పట్ల ప్రేమను, విధేయత, ఆరాధన, ఏకేశ్వరోపాసన, స్వభావం, సుగుణాలలో మరెవ్వరికి చోటు కల్పించకుండా ఉండడం. దాసుల హక్కులను చెల్లించడమనగా, తమ సోదరుల పట్ల గర్వం, అవినీతిని ప్రదర్శిస్తూ, మరే విధమైన దౌర్జన్యపు మార్గంను అనుసరించకుండా నడుచుకోవడం. మొత్తానికి నైతిక లక్షణాలలో ఎలాంటి లోపము ఉండకూడదు. వినడానికి ఇవి సాధరణమైన రెండు వాఖ్యాలే గాని ఆచరించడంలో మాత్రం చాలా కష్టమైనవి.

అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నప్పుడే మానవుడు ఈ రెండు హక్కులను నెరవేర్చుటకు తగిన సామార్ధ్యంను పొందును. ఆగ్రహ గుణం అధికముగా ఉన్న వ్యక్తిలో, అది ఉద్రేకించినప్పుడు అతని హృదయం, అతని మాటలు రెండు పవిత్రముగా ఉండలేవు. తన సోదరుని పట్ల తన మనస్సులో అపవిత్రమైన పన్నాగాలు రూపొందించుకొనును. నోటితో దూషించును. పైగా కుట్రలకు పాల్పడును. కామోద్రేకములు అధికముగా ఉన్న వ్యక్తి కామ కోరికలకు బానిసై అల్లాహ్ నిర్దేశించిన హద్దులను కూడ దాటును. మొత్తానికి మానవుడు తన గుణగణాలను చక్కదిద్దుకోనంత వరకు బహుమతిని పొందు వర్గములో చేర్చు నటువంటి మరియు స్వచ్చమైన వివేకంను, తేజస్సును సృష్టించు సంపూర్ణ విశ్వాసం అతనిలో ప్రవేశించదు. అందుకే మానవుడు స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసకుడిగా మారుటకు రాత్రింభవళ్ళు తన గుణగణాలను చక్కదిద్దుకోనుటకు ప్రయత్నించాలి. ”

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 214).

మానవజాతి పట్ల సానుభూతి చూపించు విషయంను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశములు మరి కొన్ని గలవు: వారు (అ) ఇట్లనిరి: “ ప్రతి వ్యక్తి తాను ఈ విషయాలను ఎంత వరకు పాటిస్తున్నాడు, ఎంత వరకు తన సోదరుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్నాడో ప్రతి రోజు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఈ విషయంలో తప్పక ప్రశ్నించబడును కావున మానవునికి ఇదొక పెద్ద బాధ్యత. సమ్మిళిత హదీసులలో ఈ విధముగా గలదు, ప్రళయ దినమున అల్లాహ్ తాలా ఇలా ప్రశ్నించును. నేను ఆకలితో ఉండగా నీవు నాకు భోజనం వడ్డించలేదు, నాకు దాహం వేసినప్పుడు నీవు నాకు త్రాగుటకు నీళ్ళు ఇవ్వలేదు. నేను అస్వస్థతో ఉండగా నీవు నన్ను పరామర్శించ లేదు. ఎవరినైతే ఈ విధముగా అల్లాహ్ ప్రశ్నించునో వారు అల్లాహ్‌ను ఓ అల్లాహ్ ! మేము నీకు భోజనం వడ్డించలేనంతగా నీవు ఎప్పుడు ఆకలితో ఉన్నావు?. మేము నీ దాహం తీర్చలేనంతగా నీవు ఎప్పుడు దప్పికతో ఉన్నావు?. మేము నిన్ను పరామర్శించని విధముగా నీవు ఎప్పుడు అస్వస్థతకు గురైనావు?. అని మానవుడు అర్జించగా, అప్పుడు అల్లాహ్ తాలా వారితో ఫలాన నా దాసుడు ఈ విషయంలో సతమతమయ్యేను. కాని నీవు అతనికి ఎలాంటి సహాయము చేయలేదు, అతని పట్ల సానుభూతి చూపలేదు. అతని పట్ల చూపే సానుభూతియే నాపట్ల చూపిన సానుభూతి అగునని సమాధానం ఇచ్చును. అదే విధముగా అల్లాహ్ తాలా మరొక వర్గీయులతో శభాష్! మీరు నా పట్ల సానుభూతి చూపిరి. నేను ఆకలిగా ఉన్నప్పుడు మీరు నాకు భోజనం వడ్డించితిరి, నేను దప్పికతో ఉన్నప్పుడు మీరు నాకు నీటిని అందించితిరి. మొ॥నవి అని వారిని మెచ్చుకొనును. అందుకు వారు ఓ అల్లాహ్ ! మేమెప్పుడు నీ ఆకలి తీర్చాము?, మేమెప్పుడు నీ దాహంను తీర్చాము?, అని ఆశ్చర్యముతో ప్రశ్నించగా, అందుకు అల్లాహ తాలా మీరు నా ఫలాన దాసులతో ఎంతో ప్రేమాభిమానాలతో వ్యవహరించారు, కావున మీరు నాతో కూడ అలా వ్యవహరించిన వారగుదురని సమాధానం ఇచ్చును. వాస్తవానికి అల్లాహ్ తాలా దాసుల పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించడం ఎంతో గొప్ప విషయం. అల్లాహ్ తాలా ఈ సత్ప్రవర్తనను ఎంతగానో ఇష్టపడును. అల్లాహ్ తాలా ప్రీతిని మించి మానవునికి మరేమి కావలెను?. సాధారణముగా ప్రాపంచిక వ్యవహారములో కూడ ఈ విధముగానే జరుగును. ఒకవేళ ఒక వ్యక్తి సేవకుడు అతని యజమాని మిత్రుని వద్దకు వెళ్ళినప్పుడు అతని యజమాని మిత్రుడు అతని పట్ల సానుభూతి చూపనిచో అతని యజమాని అతని మిత్రుని పట్ల హర్షం వ్యక్తం చేయునా?. అలా ఎన్నడు జరుగదు. నిజానికి ఆ సేవకునికి ఎలాంటి కష్టము కల్గించకున్నను ఆ సేవకుని యజమాని అతని మిత్రుని పట్ల సంతోషం వ్యక్తపర్చుడు. ఆ సేవకునికి చేయు అతిథి మర్యాధలు, వ్యవహరించు విధానంను ఆ యజమాని తనవిగా భావించును. అందుకే అల్లాహ్ తాలా కూడ తన దాసుల పట్ల ఎవరైన అసభ్యముగా ప్రవర్తించినచో వారిని కూడ పై విధముగా చీదరించుకొనును. ఎందుకనగా అతనికి అతని ప్రాణులు చాలా ప్రియమైన వారు. కావున అల్లాహ్ తాలా దాసుల పట్ల సానుభూతి చూపించు వ్యక్తి ఒక రకముగా దేవుని ప్రీతిని పొందువాడగును.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 215)

వారు (అ) మరల ఇట్లనిరి: “ తమ సోదరులతో పారదర్శకముగా వ్యవహరించడం సులువైన పని కాదని, అది అత్యంత కఠినమైన పనియని గుర్తుంచుకోగలరు. కపట వైఖరితో పరస్పరం కలసి మెలసి ఉంటున్నట్లుగా వ్యవహరించడం వేరు విషయం. కాని స్వచ్ఛమైన మనస్సుతో, నిండు అభిమానంతో కలిసి మెలసి ఉండడం అసలైన జీవితం. ఒకవేళ ఈ జమాఅత్‌లో స్వచ్ఛమైన అధారాభిమానాలు లేనిచో ఈ జమాఅత్ కూడ నాశనమగునని గుర్తుంచుకొనుము. వీరి స్థానంలో అల్లాహ్ తాలా మరొక జమాఅత్‌ను సిద్ధము చేయును....... దేవుని వాగ్దానం ప్రకారం పవిత్రుడు, అపవిత్రుడు ఏనాడు కలసి మెలసి ఉండలేరని గుర్తుంచుకొనుము. కావున ఇంకా సమయం ఉన్నది కావున ప్రతి ఒక్కరు తమను తాము సవరించుకోవలెను. మానవుని హృదయం దేవుని మందిరంతో సమానం. మానవుడు తన హృదయంను పరిశుద్ధి చేసుకోనంత వరకు మందిరం, మానవ గృహం ఒకే చోట ఉండలేవు. తమ సోదరుని కోసం కష్టమును అనుభవించుటకు సిద్ధముగా లేనంత వరకు దేవునితో నీ వ్యవహారము స్పష్టముగా ఉండదని మీరు గుర్తుంచుకోగలరు. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 408)

ప్రియ పాఠకులారా! మానవ సేవ, మానవ జాతి పట్ల సానుభూతిని గూర్చి బోధించిన అసాధారణ బోధనలు ఇవి. వీటిని ఇస్లాం ధర్మము బోధించగా మన ప్రియతమ నాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి ప్రియ శిష్యులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆచరించి చూపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేటి కాలంలో ఈ విషయంలో అసంఖ్యాకమైన ఉదాహరణలను నెలకొల్పిరి. నేడు జమాఅత్ అహ్మదియ్య తమ ఉత్తరాధికారి సూచనలతో మానవ సేవ కార్యక్రమాలలో పాల్గొనని ఏ శాఖ లేదు. చివరిగా అల్లాహ్ తాలాతో చేయు దుఆ ఏమనగా, అహ్మదియ్య ఖిలాఫత్ నీడలో మానవ సేవా కార్యక్రమాలలో, మరియు ప్రజల పట్ల ప్రేమాభిమానాలను ప్రదర్శించుటలో అధికాధికముగా అవకాశమును మనందరికి కల్పించుగాకా!. (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz